జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 16
స్థాపితం: 1930
17-4-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

ఢిల్లీ పర్యటన వృథా ప్రయాసేనా?

మండల ఎన్నికలో టిడిపి కాంగ్రెస్‌వాదులలో ఐక్యత కల్పించడంవల్ల, మరింత ముగాతల్యాన్ని ప్రేరేపిస్తున్నది. వెంగళరావు ప్రత్యర్థులు ఈ వర్గాలు చేతకట్టుకుని ఇంద్రప్రస్థంలో విడిదిచేసివున్నారు.

రాష్ట్ర మహిళావిభాగం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్ళి రాజీవ్‌గాంధీ

మా హైదరాబాదు ప్రతినిధి

ఎన్నికల ఫలితాలను ఆయన్ను పిసిసి అధ్యక్షుగా ఏకీ ఘరికొల్పే విధంగా మల్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

అందువల్లే ప్రస్తుతం కాంగ్రెస్ రాజకీయరంగం ఢిల్లీకి మారింది. ఇంగం అనుకూల, ప్రతికూలవర్గ ప్రముఖు వినతి దర్శనభాగ్యం వీరిలో ఏకొందరికోగాని లభించలేదు. ప్రధానిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడే అవకాశం దొరికినవారిలో తుంగతుర్తి ఎమ్మెల్యే శ్రీ దామోదరరెడ్డి, మాజీమంత్రి శ్రీ గోవర్ధనరెడ్డి ప్రభృతులు, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యదర్శి డా. అయిన దక్కన్ క్రానికల్ ప్రచురణ సంస్థల అధినేత శ్రీ టిక్కవరపు చంద్రశేఖరరెడ్డి వీరికి ప్రధాని ఇంట్లో ప్రవేశభాగ్యం కల్పించారట. వీరు వెంగళరావుపై మరీ తీవ్రమైన ఫిర్యాదుల పత్రం సమర్పించారు. ఆయన జి. ప్ర. ప. ఎన్నికలలో పార్టీవిజయానికి కట్టుదలగా కృషిచేయలేదన్నది ప్రధాన ఆరోపణ.

ఎన్నికల ప్రచారానికి మొత్తం 8 రోజుల వ్యవధి వుంటే, అందులో నాలుగురోజులు ఖమ్మం జిల్లాకు పరిమితమైపోయారని, ముఖ్యాతిథి భాగం రాష్ట్రాన్ని గాలికి వదిలేశారని వీరు ఆరోపించారు. పార్టీ టిక్కెట్ల పంపకంలో, ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులను విస్మరించారన్నది ఇంకొక ఫిర్యాదు. పలు జిల్లాలలో అభ్యర్థులకు పిసిసి నుంచి ఏవిధమైన నిధులు, సహాయం అందలేదని, గాంధీభవన్‌లో ధనమట్టు తెలివ సం [illegible] పార్టీని పటిష్ఠం చేయడంతోపాటు, ఎన్టీఆర్‌ను అనవసరంగా బూతులు తిట్టి

—కొరవ 7వ పేజీలో

వెంగళరావును ఊడబెరకమని ఎమ్మెల్యేలు విన్నవిస్తే ప్రధాని విని ఊరుకున్నాడట!

నైతిక బాధ్యత ఇదివరకు లేదా?

మాజీ విద్యామంత్రి శ్రీ ముద్దుకృష్ణమనాయుడు రాజీనామా ఉదంతంపై ఇంకా తర్జనభర్జనలు జరుగుతూనే వున్నాయి. ఒకప్రక్క ఆయనకు తిరిగి మంత్రిపదవి ఇవ్వాలనే ఆలజడి ఆయన స్వంతనియోజక వర్గంలో తలఎత్తుతుంటే, ఇంకొక ప్రక్క, ఆయనపట్ల అధిష్ఠానవర్గానికి జాలి కలుగకుండా చూడడానికి చంద్రబాబు శిష్యగణం జాగ్రత్తపడుతోంది.

ముద్దు రాజీనామాపై తర్జనభర్జనలు

ముఖ్యమంత్రి ఎంత నమ్మి బిగికి వచ్చటి! లీక్‌కాస్ పరీక్షాపత్రాల వెల్లడి వల్లనే ముద్దుకృష్ణమనాయుడు రాజీనామా చేశాడన్న వాదంతో అధిక సంఖ్యాకులు ఏకీభవించడంలేదు. ప్రశ్నాపత్రాలు వెల్లడి కావటం ఇది మొదటిసారి కాదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత పలుసార్లు అవి వీధులకెక్కాయి. ఆఖరకు మెడికల్ ఎంట్రన్స్ ప్రశ్నాపత్రాలు సైతం కిళ్ళీ బంకుల్లో సిగరెట్లతోపాటు విక్రయమైనాయి.

మరి అప్పుడంతాలేని నైతికబాధ్యత, ఇప్పుడుమాత్రం ఎందుకు వహించవలసి వచ్చిందనేది ప్రశ్న. దీనికి ప్రముఖ వర్గాలనుంచి సరైన సమాధానం రావటం లేదు. ఈ విషయం ఎత్తిచూపడంతో


—కొరవ 7వ పేజీలో



OPENING SHORTLY
with
AIR-CONDITION
and
A NEW VARIETY
VEG. TASTE

MURALIKRISHNA [A.C]
Prakasam Buildings Madras Bus-stand
NELLORE

తల్పగిరి కాలని



కేవలం నెలకు రు. **500/-**లు మాత్రమే వాయిదాల పద్ధతిలో చెల్లించి, సొంత గృహమును పొందుటకు నెల్లూరు పట్టణములో చక్కని అవకాశం.

నెల్లూరు-మద్రాసు జి.ఎన్.టి. రోడ్డు కుడిప్రక్కన, ఆటోనగర్ వద్ద, స్వామి అయ్యప్ప దేవాలయం సమీపంలో, టౌనుకు ఆనుకొని 'లే అవుట్' చేయబడినది

1) 33 1/3 అంకణములు/267 చ. గ. గల ప్లాటులో 5½ అంకణములు 400 చ. అ. సింగిల్ బెడ్‌రూం గృహము కేవలం రు. 55000/-మాత్రమే
2) వాయిదాల పద్ధతిలో గృహము పొందగోరువారు ముందుగా రు. 15,000/- చెల్లించి మిగిలిన పైకము నెలకు రు. 500/-లు చొ॥న 120 నెలలు చెల్లించవలెను.
3) డ్రైనేజ్, రోడ్డు కరెంటు వసతులు కల్పించబడును. ప్రతి ఇంటికి ఒక బావి త్రవ్వి వీలువసతి ఏర్పాటు చేయబడును.
4) కేవలం ప్లాటుమాత్రమే కొనుగోలు చేయుటకుకూడా అవకాశం కలదు.
5) మొదటి గ్రూపులో చేరిన 50 మందికి 18 మాసములలో గృహనిర్మాణము పూర్తిచేయబడును
6) ప్లాటు కొనుగోలు చేయువారికి మొదటి వాయిదా రు. 5,000/- చెల్లించిన మిగిలిన పైకము వాయిదాల పద్ధతిలో చెల్లించుటకు తగు ఏర్పాటు చేయబడును.
7) ప్లాటు కొనుగోలు చేయువారు రు. 500/-లేదా గృహనిర్మాణము స్కీములో చేరువారు రు. 1000/- లోతను అడ్వాన్సు చెల్లించి నచ్చిన ప్లాటుల వెంటనే రిజర్వు చేసుకొనవచ్చును.
8) ప్రతి ఆదివారం ఉదయం 8 గం॥ నుండి 12 30 గం॥ వరకు స్థలం దర్శనము కొరకు మా ఆఫీసు నుండి ఉచిత వాహన సౌకర్యము ఏర్పాటు చేయబడును

వివరములకు:

ఫోన్: 6729

జె. ఎల్. నారాయణ & కంపెని

14/291, ఊర్వశి కాంప్లెక్స్, కాపువీధి-నెల్లూరు

జిల్లా నాయకుల ఫిల్లీపోక కారణం?

ఒకప్పుడు జిల్లాదాటితే తెల్లారి జిల్లా కార్యకర్తల మధ్యనుంచి 13 తేదీ రిపోర్టులు రాబట్టి కానివ్వమన్నట్టు శ్రీ వసిరెడ్డి రామారెడ్డి రోజు, రాబట్టి పంపుతుంటే కొందరు ఇ. ఎ. ఎస్. ఐ. పి ఎస్. అధికారులు తెలుగుదేశం ఏజెంట్లుగా చేసిన భ్రష్టకార్యాలు చెప్పుకోలేనివి. వీరందరూ నాయుడుపేట్టుకి తిమ్మరావడం మొదలిది. రెండవది-ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ వెంగళరావుమీద ఆరోపణలన్నిటినీ కమ్మేయడం.

మన జిల్లానుండి పోయినవారు పైరెండో మొదటిదానికంటే విషయం ఎట్టుబట్టినా, రెండవదాని విషయంలో పూర్తిగా ఏకీభవిస్తాం. పూర్వపు ఏకీభవించడంకారు, వెంగళరావుగారికి వ్యతిరేకంగా తిరిగారా దాగిస్తాయిమా. ! వెంగళరావుపట్ల వీరి వ్యతిరేకతకు మొదటి కారణం. జిల్లా ప్రజా పరిషత్తు అభ్యర్థిగా మొదటగా మోహనరెడ్డిని నిర్ణయించి, తరువాత అకస్మాత్తుగా అతన్నుమార్చి కె. కె. రెడ్డిని ఖరారుచేయడం.... రెండవ కారణం- హైదరాబాదులో జరిగిన జిల్లా ప్రజాపరిషత్తు అభ్యర్థి నిర్ణయ సమావేశంలో వెంగళరావుగారు అసలు సంజీవరెడ్డిపట్ల అవమానకరంగా వ్యవహరించడం.... వెంగళరావు వ్యతిరేకసమన్వయకర్తలు సంబంధించి మొదటి మొదటి జిల్లా కాంగ్రెస్ అభ్యర్థుడు కె. వి. సుబ్బారెడ్డి ఓడిపోవాలన్న కసితో పనిచేసిన కారణంగా తనను అవమానించిన కారణంగా వెంగళరావుమీద ప్రతీకారం తీర్చుకోవడంగానే వుంటుంది!

మనకు తెలుగుదేశం మీదనో కాదుకాని ఇందిరాకాంగ్రెస్ వ్యతిరేకంగా పూర్తి పోరు చేస్తూ నాయకులను ఆరోపణలు చేస్తూ సమర్థించి రాయచూరు తెలుగుదేశానికి మద్దతు ఇవ్వడానికి సుబ్బారెడ్డి పరిపాలన పట్ల వ్యతిరేకతతో రిక్షిపోయిన వర్గాలలో సుబ్బారెడ్డి మొదటివాడుగావుండవచ్చు. వంజీవరెడ్డిగారు వీటితో చేతులు కలిపి రిక్షి రాయకూటానికి నాయకత్వం వహించిన కారణంగా తనను అవమానించిన తెలుగుదేశమీద ప్రతీకారం తీర్చుకోవడంగానే వుంటుంది!

మన జిల్లా తెలుగుదేశం ఏజెంట్లు ఎవరో కాదు. ఇందిరాకాంగ్రెస్ వ్యతిరేకంగా పూర్తి పోరు చేస్తూ నాయకులను ఆరోపణలు చేస్తూ సమర్థించి రాయచూరు తెలుగుదేశానికి మద్దతు ఇవ్వడానికి సుబ్బారెడ్డి పరిపాలన పట్ల వ్యతిరేకతతో రిక్షిపోయిన వర్గాలలో సుబ్బారెడ్డి మొదటివాడుగావుండవచ్చు. వంజీవరెడ్డిగారు వీటితో చేతులు కలిపి రిక్షి రాయకూటానికి నాయకత్వం వహించడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయారని ఎవరైనా అనుకుంటే వారి అజ్ఞానానికి జాలిపడటం తప్ప ఏమీ చేయలేము.

> జిల్లా ప్రముఖ అభ్యర్థి రాజమోహన రెడ్డి అయితే గెల్చివుండు ననే ప్రచారపు అంతరార్థమేమిటి?
>
> జె. కె. కి ఈవర్గం చేయలేదనేగా?

ఇక్కడ ఒక ప్రముఖ అభ్యర్థి రాజమోహన రెడ్డి అయితే గెల్చివుండునని ప్రచారం చేసిన వర్గం ఎవరిది? ఆ ప్రముఖ అభ్యర్థి ఎవరు? ఆ ప్రముఖ అభ్యర్థి ఓడిపోవడానికి కారణం

జమీన్‌రైతు

వి. పి. సింగ్ వివాదం

వి. పి. సింగ్ మంత్రివర్గం నుంచి నిష్క్రమించారు. నీతి, నిజాయితీ, నిర్మొగమోటం, నిర్భీతులకు మారుపేరుగా ప్రసిద్ధికెక్కిన వి. పి. సింగ్ వెడలిపోవడం రాజీవ్ ప్రభుత్వ ప్రతిష్టకు భంగకర మనడంలో సందేహమేలేదు. అటు రాజకీయాలలో అవినీతి, ఆశ్రిత పక్షపాతాలను తొలగించేయడానికి ఒక మహాయజ్ఞం నిర్వహించిన విశుద్ధ నాయకుడు ఇటువంటి రాజకీయ దుమారంలో చిక్కుకుని, అవమానితుడై గద్దెదిగవలసిరావడం విచారకరమైన విషయం.

ఆర్థికశాఖనుంచి రక్షణకు మారినరోజే వి. పి. సింగ్ మార్గంలో కంటకాలెదురౌతున్నాయని ప్రజలూహించారు. తదనంతర పరిణామాలు ఆ అభిప్రాయం వాస్తవమని రుజువుచేశాయి. ఆయన పదవీత్యాగానికి ఫెయిర్ ఫాక్స్ కుంభకోణం, ఆయుధ కొనుగోలు కుంభకోణంపై దర్యాప్తులు కారణాలైనాయి. ఫెయిర్ ఫాక్స్ ఉదంతం అత్యంత దురదృష్టకరమైనది. రిలయన్స్ వంటి కుబేర సంస్థలు విదేశాలలో మనదేశ ప్రయోజనాలను ఎలా తాకట్టుపెట్టి, లబ్ధిపొందుతున్నదీ విచారించడానికి వి. పి. సింగ్ ఈ సంస్థను నియమించారు. అమెరికాలో మనకు ఇంటలిజెన్స్ లేదుకాబట్టి, అక్కడి సంస్థపైనే ఆధారపడడంలో తప్పులేదు.

కానీ మనది ప్రజాస్వామ్యదేశం. ఒక్కొక్కసారి సదాశయంతో తలపెట్టిన పనులవల్ల దురుద్దేశ్యాలు ఆపాదింపబడడం సర్వసాధారణమైన విషయం. ఈ నియామకం చేసేముందు ఆయన ప్రధానికి చెప్పి, అమెరికాలోని రాయబార కార్యాలయాన్ని సంప్రదించి, ఫెయిర్ ఫాక్స్ సంస్థ గతచరిత్రను పరిశీలించివుంటే ఏపేచీ వచ్చేదికాదు. ఎవరికీచెప్పకుండా, ఎవరినీ నమ్మకుండా స్వతంత్రంగా వ్యవహరించడంతో ఆయన శీలశంకకు గురికావడమే కాకుండా, ప్రభుత్వాన్నే చిక్కుల్లోపెట్టారు.

పార్లమెంట్‌లో, పత్రికలలో ఈ ఉదంతం విమర్శనాగ్ని పర్వతాలను బ్రద్దలుచేస్తున్న సమయంలో ఆయుధ కుంభకోణంపై దర్యాప్తుకు ఆదేశించడం మరీ అలజడిరేపింది. జర్మనీ నుంచి సబ్ మెరీన్ల కొనుగోలులో 30 కోట్ల రూపాయలు చేతులుమారాయన్న ఆరోపణపై ఈ దర్యాప్తు. ఈ విషయంలోనూ వి. పి. సింగ్ ఇటు ప్రధానినికాని, ఇటు తన తోటి మంత్రులనుకాని సంప్రదించలేదు; పార్లమెంటుకు చెప్పలేదు నేరుగా పత్రికాప్రకటన విడుదలచేశారు. ఇందిరాగాంధీ హయాంలో జరిగిన గోల్మాల్‌పై, ఇన్నేళ్ళ తర్వాత ఇంత హడావుడి నిర్ణయం తీసుకోవడం- ప్రభుత్వాన్ని ప్రధానిని చిక్కుల్లో పెట్టడానికితప్ప మరిదేనికీ కాదన్న విమర్శకు ఆయన ఆస్కారం కల్పించారు. కాంగ్రెస్‌పార్టీ సభ్యులచేతనే తీవ్రనిందలకు గురై ఒంటరివాడై నిష్క్రమించారు.

రాజకీయాలలో వి. పి. సింగ్ వంటి సత్పురుషులు వుండడం ఎంత సంతోషించదగిన విషయమో: వారివల్ల అనవసర వివాదాలు యేర్పడి ప్రభుత్వాలు చిక్కులలో పడడం అంతే దురదృష్టకరం. వి. పి. సింగ్ కనీసస్థాయి ప్రజాస్వామ్య సాంప్రదాయాలకు విలువనిచ్చి ప్రధానిని, పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకొనివుంటే ఇప్పటి పరిస్థితి ఏర్పడివుండదు.

అమితాబ్ బచ్చన్ వంటి సన్నిహితులకు స్విస్ బ్యాంకులలో వున్న గుప్తనిధులను 'ఫెయిర్ ఫాక్స్' వెలికితీస్తుందనే భయంతోనే రాజీవ్‌గాంధి వి. పి. సింగ్‌ను వదిలించుకున్నారనే అపోహలు ప్రజలలో ఇప్పుడు ఏర్పడ్డాయి. సింగ్‌వలె రాజీవ్‌కూడా మచ్చలేనివాడని ఇప్పటివరకు జనాభిప్రాయం, ఆ మంచిపేరు నిలబెట్టుకోవడానికైనా 'ఫెయిర్ ఫాక్స్' పై నిష్పక్షపాత దర్యాప్తు జరిపించి, ఆ నివేదికను ప్రజలముందు పెట్టడం; వి. పి. సింగ్ ఏ ఆశయాలకు కట్టుబడి అందరికి విరోధిగా మారారో, ఆ సదాశయాలను కొనసాగించి, రాజకీయ రంగంలో, ఆర్థికరంగంలో కుట్రలు, కుంభకోణాలకు తావులేకుండా రూపుమాపడానికి నిర్భయంగా, నిష్పక్షపాతంగా పని చేయడం రాజీవ్‌గాంధి కర్తవ్యం. ఆ కృషిలో ఆయన విఫలమైతే, వెనుకంజవేస్తే ప్రజలలో చులకనైపోతారు; ప్రభుత్వంపై పట్టు కోల్పోతారు.

జమీన్‌రైతు

16.4.1937

తిక్కన జయంతి

కాలం గతించేకొద్దీ కవిత్వం రుచి హెచ్చినా ఆయన రుచి తక్కువకాదు. తెలుగు కవిబ్రహ్మ సంకల్పించిన మహా గ్రంథం వేలాదివిశేషాలకాలవాలం?

తాను తాను కవికయ్యగారికిచ్చిన భూమి. కవిబ్రహ్మగారి జయంతి నమర్పించుకున్న పునరుక్తి దోషం దీనికేమైనా ఆపాదించిరో చూడ మంటూరి అధ్యక్షతన వేదపారీణులైన మంత్రి శాస్త్రి వెళ్ళారు. దేనికైనా మంచిది కోడూరు శాస్త్రులచేత కొంచెం విభూతి ఇట్టించండి బ్రాహ్మణ యూనియన్.

పిడుగుపడి వాన

నెల్లూరుకు 5 మైళ్ళ దూరమునందున్న యల్లాయపాలెంలో 9 తేది పిడుగుపడి వివరీతంగా కురిసింది. 10 మంది గాయపడిరి. ఒకరికి బలమైన గాయము తగిలెను. పంటలకు నష్టము కలిగెను.

దశరథరామిరెడ్డి

ఎముకలుకూడా పోవిడిలేదు

మద్రాసు కుట్రకేసులో 2 నంబరు ముద్దాయి అనుభవించిన పరిస్థితి కరలేని దశ

50 ఏళ్ల క్రితం ఈవారం

దశరథరామిరెడ్డి (బి. ఎ.) గారు 8 మాసాలుగా కనుపడడంలేదు. ఖూనీ చేయబడ్డట్లు పలు రకముల ప్రజలలో వదంతులు. పోలీసువారు చేతులు వెల్లికించేసినట్లు తెలుస్తూంది పోలీసు విచారణ జరిగిన విషయమే తెలియకపోవడం చిత్రంగావుంది.

నెల్లూరు ముచ్చట్లు

నెల్లూరి వరసింహారావుగారి పుణ్యమాంటూ యజాగేషన్ కౌన్సిల్ ప్రెసిడెంటు ఎలక్షన్ విషయంలో నెల్లూరు జిల్లా ప్రజలంతా దగపడుతుంది ఎదుట ఏర్పడింది ఇంత కంటె ఏం చేస్తారు? తీరా కోర్టుకెక్కినా ఏర్పడింది మొగతపనుంటే.

* * *

ఎన్నాళ్ళు కొనా. కృష్ణా!! హైకోర్టు ఇంజనీయరు దుర్గాప్రసాదరావుకు మెచ్చుకొని లిస్టులో రాజధానికి మార్పు చేశారు. అర్హత గల ప్రదేశాలలో నెంబరిగాని. అవసరతగల ప్రదేశాల పుండడం ధర్మమా? పెద్దవారికి ఒక పదవి తప్పి తగ్గిపోయింది

జయప్రకాశనారాయణగారికి 3 నెలల ఖైదు

ఏప్రెల్ 1 తేదిన పోలీసు ఉత్తర్వులను అతిక్రమించి ఊరేగింపు జరిపినందులకై సోషలిస్టునాయకుడు జయప్రకాశ్ నారాయణగారు మరికొందరు అరెస్టు చేయబడి 3 నెలలు విడిఖైదు విధింపబడెను జయప్రకాశ్ నారాయణగారికి 'ఏ' క్లాసును తక్కినవారికి 'బి' క్లాసును ఇవ్వబడెను

ప్రజా ప్రతినిధుల్లారా- పారిశ్రామికాభివృద్ధికి నడుం బిగించండి!

జిల్లాలో రకరకాల ఎన్నికల దుమారాలు సద్దుమణిగాయి. జి. ప్ర. స. నుండి మునిసిపాలిటీలవరకు గెల్చిన అభ్యర్థులు ఇకనైనా జిల్లా అభివృద్ధి పట్ల దృష్టి పెట్టడం అవసరం. ప్రకృతి వైపరీత్యాల వల్ల నెల్లూరుజిల్లా రైతాంగం నడుములు విరిగిపోయి వున్నాయి. ఈదశలో గ్రామీణ ఆర్థికవ్యవస్థ చక్కదిద్దాలంటే పారిశ్రామికంగా అభివృద్ధి పొందడమొక్కటే శరణ్యం. ప్రజాప్రతినిధులు ఈ దిశలో కృషిచేయడం అవసరం.

ఈ ప్రణాళికాకాలంలో రాష్ట్రంలో రెండు రేడియో కేంద్రాలు పెట్టాలనే ప్రతిపాదనవుంది వాటిలో ఒకటి నెల్లూరుకు తెచ్చేందుకు అందరూ పట్టుదలగా పనిచేయాలి. అవసరమైతే ఉద్యమమైనా నిర్వహించాలి వ్యవసాయ కళాశాల విషయంలోకూడా ఇటువంటి కృషే జరపడం అవసరం.

—ఎం. లక్ష్మణకుమారరెడ్డి.

హైదరాబాదు

జనవాణి

కుడితిపాళెం వంతెన

మైపాడు రోడ్డులో పల్లిపాడుకు పోయే చెరువు కట్ట ప్రక్కన వుండే కుడితిపాళెం కాల్వ వంతెన శిథిలమై పిట్టగోడలు కూలిపోయి ప్రమాదకరంగా తయారైవుంది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే రోడ్డుపై ఇటువంటి మృత్యుద్వారాలు తెరిచిపెట్టడం అధికారులకు భావ్యమా?

నెల్లూరు -షేక్ ఖాదర్‌బాషా

ఎమ్మెల్యే ఇంటిచుట్టూ నీరు

జిల్లాకోర్టు పక్కన నెల్లూరు ఎమ్మెల్యే కె. వి. సుబ్బారెడ్డిగారి ఇంటిచుట్టూ -కొరవ 7వ పేజీలో

౩ఓ 60వ గీతాజ్ఞాన యజ్ఞము



శ్రీ శ్రీ శ్రీ స్వామి
సుందర చైతన్యానంద గారిచే
(సుందర చైతన్యాశ్రమం, ధవళేశ్వరం)

నెల్లూరు - టౌన్ హాలులో
తేది 20-4-87 నుండి 29-4-87 వరకు
సా॥ 6-30 నుండి 8 గం. వరకు

భగవద్గీత

13వ అధ్యాయముపై (క్షేత్ర క్షేత్రజ్ఞ విభాగయోగము)

తేది 21-4-87 నుండి 29-4-87 వరకు ఉదయం గం. 6 నుండి 7 గం వరకు
నారద భక్తిసూత్రములపై ఉపన్యాసములు జరుగును.

తేది 30-4-87 సా॥ 6 గంటలకు శ్రీశ్రీశ్రీ స్వామి సుందర చైతన్యానందుల వారికి సన్మానము.
సాయంత్రం 7-30 గంటలకు నెల్లూరు జైహింద్ నృత్యమండలి వారిచే
'భగవద్గీత' అను నృత్యనాటిక ప్రదర్శింపబడును.

రచన, నిర్వహణ: నాట్యాచార్య, ప్రయోక్త: శ్రీ కోట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు
నేపథ్యగానం: మధురగాయకులు శ్రీ అద్రా కృష్ణమూర్తిగారు A I R

అందరూ ఆహ్వానితులే !

భవదీయులు,
గీతాయజ్ఞ కమిటి-నెల్లూరు.

'వ్యాసవల్లరి' ఒక ఉత్తమ వ్యాససంపుటి

నెల్లూరు ప్రముఖ న్యాయవాది, రచయిత శ్రీ పి. వి. రమణారెడ్డి రచించిన "వ్యాసవల్లరి" గ్రంథావిష్కరణ 9 తేదీ సాయంత్రం టౌనుహాలులో అతి సమ్మర్దంగా జరిగింది. 'జనసమ్మర్దం' అని ప్రత్యేకంగా ఎందుకు పేర్కొంటున్నామంటే సాధారణంగా మన సాహిత్య సభలు "ఖాళీ కుర్చీల" సాక్షిగా జరుగుతుంటాయి. ఒక్కొక్కసారి హాల్‌లోని గోడ గడియారం పేదవిధంగా నిశ్శబ్దంగా చూస్తూ ఉంటుంది. అటువంటిది

గ్రంథావిష్కరణ సభలో ప్రశంసలు

ఈ సభకుమాత్రం దాదాపు టౌనుహాల్ నిండినంత జనం వచ్చారు రమణారెడ్డి గారి జనప్రియత్వ మహిమ అది.

సభను వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ జి. ఎన్. రెడ్డి అధ్యక్షించి పుస్తకం ఆవిష్కరించారు. పుస్తకం వ్యాసాల సంకలనం కాబట్టి తెలుగులో "వ్యాసం" అనే పదం పుట్టుపూర్వోత్తరాలను గురించి సవివరమైన ప్రసంగం చేసి పరిచయం చేసారాయన.

వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు హెడ్ శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి గారు మాత్రం గుర్తించకుండా అరగంటకుపైగా వ్యాసవల్లరిని గురించి అనర్గళంగా ఉపన్యాసం చేశారు. వ్యాసానికి ప్రధానంగా ఉండవలసిన లక్షణాలైన విచారకత్వం, ఏకాంతత్వం, ఆత్మ కథనా స్వభావం, విశ్వాసనీయత్వం, మిత్రత్వం, వ్యక్తిత్వ ప్రదర్శన, స్వతంత్రత మొదలైనవి వ్యాసలక్షణాలు. రమణారెడ్డి గారి వ్యాసాలలో అన్నీ సమపాళ్ళలో సమ్మేళనం చెందాయని ప్రశంసించారాయన.

రమణారెడ్డిగారిలో జాతీయ భావం స్పష్టమైన అభిప్రాయాలున్నాయి. రవీంద్రుడు ప్రబోధించిన విశ్వమానవత, వసుధైక కుటుంబం ఏర్పడాలనే వాంఛ ఆయనలో ప్రబలంగా వుంది. ఆత్మ సాక్షిగా రాగద్వేషాలు రూపుమాసిపోవాలన్న తపన, సమాజ నిరాదరణకు గురైన అభాగ్యుల కన్నీటికథలకు స్పందించే గుణం ఆయనలో వున్నాయి. అందువల్లే ఆయన రాజకీయాల గురించి వ్రాసినా, మదర్ థెరిస్సా, వేమన, నారాయణగురు వంటి వ్యక్తులపై వ్యాసం వ్రాసినా అది సమగ్రసుందరంగా భాసిస్తూంది, అన్నారు సుబ్బారెడ్డి.

కళాప్రపూర్ణుడు, శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి పరామర్శలుగా పుస్తకం గురించికంటే, పుస్తక రచయిత జీవితాన్ని, గుణగణాలను గానంచేయటానికి అధికసమయం కేటాయించారు. రమణారెడ్డిగారు కాలానుగతంగా భావంలో వున్నతికిఎదుగుతూవచ్చారని, ఆ పరిపక్వత వ్యాసవల్లరిలోని ప్రత్యక్షరంలో ప్రతిఫలిస్తున్నదని ప్రశంసించారాయన.

—తరువ 11వ పేజీలో



'వ్యాసవల్లరి' గ్రంథావిష్కరణ గావిస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ ఆచార్య జి. ఎన్. రెడ్డి చిత్రంలో ఎడమనుండి వరుసగా: గ్రంథకర్త పి. వి. రమణారెడ్డి, కళాప్రపూర్ణ మరుపూరు కోదండరామరెడ్డి, ఆచార్య జి. ఎన్. రెడ్డి ఆచార్య మద్దూరు సుబ్బారెడ్డి

పన్నుల వసూలులో ఫస్టుంటే చాలదు- పౌరసౌకర్యాల విషయంలో శ్రద్ధ కావాలి!

నెల్లూరు మునిసిపాలిటీలో ఇంటి పన్ను వసూళ్ళు బాగా జరుగుతున్నాయంటున్నారు- కమీషనరు శ్రీ జగ్గిరెడ్డి గారు. 87 మార్చినాటికి 87 లక్షలు వసూలు కావలసివుంటే 77 లక్షలు జమైనాయట ఎన్జీఓల సమ్మె ఎన్నికలు లేకుంటే నూటికి నూరుశాతం సాధించే వారట.

పన్నులు ముక్కుపిండి వసూలుచేయడంలో మీరెప్పుడూ ఘనులే; పౌర సౌకర్యాల కల్పనలో కూడా ఆ పట్టుదల, శ్రద్ధ అలవర్చుకుంటే నెల్లూరియులెంత సంతసిస్తారు చెప్పండి!

బాలాజీగ్యాస్ కూడా!

ఇండేన్ గ్యాస్ మా తమేనా, బాలాజీ గ్యాస్ గృహిణుల గోడు మీకు విన్పడ

నెల్లూరు సంగతులు.

లేదా అని నిలదీస్తున్నది మమ్మల్ని ఒక ఇల్లాలు. గతవారం ఇండియన్ గ్యాస్ వినియోగదారుల ఫిర్యాదుపై మేము వార్త ప్రకటించినతర్వాత! హెచ్. పి. గ్యాస్‌ను పంపిణీచేసే బాలాజీ గ్యాస్ డీలరుతో మరీ ఇబ్బందిగావుందన్నది. వీరి ఆరోపణ. గ్యాస్ అయిపోతే బుక్ చేయడమే కష్టంగావుందట; కొత్త సిలిండర్ కోసం రోజులతరబడి ఎదురుచూడవలసి వస్తున్నదట.

అయ్యా, డీలరుమహాశయా, ఇల్లాళ్ళ గోడు విన్పించుకోండి!

కళామందిర్ వార్షికోత్సవం

నెల్లూరులో నామరతంపరగా పుట్టుకొని వస్తున్న సాంస్కృతిక సంస్థలలో ఒకటి—'కళామందిర్'—వార్షికోత్సవం ఇటీవల కన్నులపండుగగా జరిగింది. జిల్లా జైలు సూపరింటెండెంట్ శ్రీ గురవయ్య అధ్యక్షించారు; పామూరు కాలేజి రిటైర్డ్ ప్రిన్సిపల్ శ్రీ కె. బలరామరెడ్డి ముఖ్య అతిథ్యం నెరపారు. త్యాగరాజ ఆరాధనోత్సవాల వ్యవస్థాపకులు శ్రీ పండితారాధ్యుల శివసాంబమూర్తి రచయిత

-తరువ 11వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు షెడ్యూలు కులముల సేవా సహకార సంఘము, పోలీసుకాలనీ, నెల్లూరు-4

టెండరు నోటీసు

టెండరు నోటీసు నం. 1/87-88, 9-4-87

ఈదిగువ కనుబరచబడిన పనులకొరకు కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, షెడ్యూలుకులముల సేవా సహకార సంఘము, నెల్లూరువారిచే సీలువేసిన టెండర్లు కోరడమైనది.

1. టెండర్లకొరకు దరఖాస్తులు స్వీకరించు తేది: 25-4-87 2. టెండరుఫారములుఇచ్చు తేది: 30-4-87.
3. టెండర్లు స్వీకరించు తేది: 2-5-87.

క్ర. నం.	పని పేరు	టెండరు పిలువబడిన మొత్తము	టెండరు షెడ్యూల్సు ధర & సేలుటాక్సు	ధరావత్తు కంట్రాక్టు తరగతి	పని పూర్తి చేయవలసినవ్యవధి
1	2	3	4	5	6
1.	షెడ్యూలు కులముల బాలుర వసతి గృహము నిర్మాణము, కోగోలు	6 లక్షలు	200/- + 10/-	9000/- 3 తరగతి	తొమ్మిది నెలలు
2.	సంగ్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లిగ్రామంలో పట్టుపురుగుల పెంపక కేంద్రమునకు మూళ్ళతీగ కంచె వేయుటకు	50 వేలు	50/- + 3/-	750/- 4 తరగతి పైన	రెండు నెలలు
3.	సంగ్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లిగ్రామంలో పట్టుపురుగుల పెంపక కేంద్రమునందు కార్యాలయ భవన నిర్మాణము	25 వేలు	40/- + 2/-	375/- 4 తరగతిపైన	రెండు నెలలు
4.	ఆత్మకూరు మండలంలోని వాసిలి గ్రామమునందు బోరీఘాట్ నిర్మాణము	50 వేలు	50/- + 3/-	750/- 4 తరగతిపైన	మూడు నెలలు
5.	ఇందుకూరు పేట మండలంలోని కొత్తూరు గ్రామము వందు బోరీఘాట్ నిర్మాణము	50 వేలు	50/- + 3/-	750/- 4 తరగతిపైన	మూడు నెలలు

-వి. యస్. యస్. రాజు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు

❖ కవితలు ❖

మిథ్య

'రసిక్'

ఈమధ్య దేశంలో
"మిథ్య"పై సాగుతున్నాయి
తర్జనభర్జనలు
తండోపతండాలు
పార్థివ శరీరంతోబాటు పొందులేని ఆత్మ
ఆత్మ కాపురముండని పార్థివశరీరం
రెండూ రెండే; రెండూ మిథ్యలే:

అసలింతకూ మిథ్యగానిదేదో
చెప్పండి, కాస్త వింటాను—

పాలకుల భద్రతాభావం చేకూర్చలేని
రక్షకభట వ్యవస్థ మిథ్యకాదా!
గురువులూ, శిష్యులూ తోడుదొంగలై
విలసిల్లుతోన్న విద్యాలయాలు మిథ్యకాదా
వైద్యులూ, మందులూ కొరవడిన
ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలూ మిథ్యకాదా!
అవకాశవాద రాజకీయ రణరంగంలో
సిద్ధాంతాలు ఊను మిథ్యకాదా!
కత్తుంపుచ్చుకోని వరుడూ
లంచంపుచ్చుకోని అధికారి
సజావుగా జరిగిన ఎన్నికలు

—తరువ 11వ పేజీలో

వెక్కిరిస్తున్నాయి

గ్రిద్దలూరు గోపాలరావు

ఆక్కలేని
గుక్కతడపలేని
గంజినీళ్ళముంత,
ముద్దిచుట్టూ
ముడి పెట్టలేని
మూరెడు గోచిపాత,
పేదరాలి
మానాన్ని దాచలేని
చారెడు చింపిపాత,
రోడ్డుప్రక్కన
నారనత్వంగా
బ్రతుకీడుస్తున్న
బీదాబిక్కి జనం,
వెక్కిరిస్తున్నాయి....
దరిద్రాన్ని
హరించమని
కోట్లు కోట్లు
కేటాయిస్తున్నామని....
లక్షలు లక్షలు
వెచ్చిస్తున్నామని....

—తరువ 11వ పేజీలో

మంత్రిగీసిన గిరిలోనే సొసైటీల విలీనం!

- సంఖ్య 278 నుంచి 147కు తగ్గింది!
- గూడూరుడివిజన్‌లో మార్పులేలేవు!
- ప్రత్యర్థులతోక కత్తిరించడానికి సొసైటీలను తారుమారుచేస్తున్నారు!

అధికారిక సమాచారం ప్రకారం కమిటీ వేయడం దాదాపుపూర్తయింది. ఇంకా 147 కి తగ్గించాలి. జిల్లా సహకార అభివృద్ధి అధికారి ప్రతిపాదన మేరకు 131 సొసైటీలు రద్దు కాబోతున్నాయన్నమాట. గ్రామాల జాబితా, ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు పూర్తయ్యాయి. ఓటర్ల సంఖ్యలో కూడా మార్పులు వచ్చాయి. ఇంకా ఎన్నికల తేదీ ప్రకటించడమే తరువాయి.

జిల్లాలో మొత్తం 278 సొసైటీలున్నాయి. వాటిని 147 కి తగ్గించాలని జిల్లా సహకార అభివృద్ధి అధికారి ప్రతిపాదించారు. ఇందులో 131 సొసైటీలు రద్దు కాబోతున్నాయన్నమాట. గ్రామాల జాబితా, ఓటర్ల జాబితా మార్పులు పూర్తయ్యాయి. ఇంకా ఎన్నికల తేదీ ప్రకటించడమే తరువాయి.

అయితే నెల్లూరుజిల్లా పరిధిలో పనిచేస్తున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మంత్రులు, శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ విలీనం ప్రక్రియలో తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఈ ప్రక్రియను ఉపయోగించుకుంటున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే కొన్ని సొసైటీలు రద్దు కాకుండా ఆపగలిగారని, మరికొన్ని సొసైటీలను రద్దు చేయించగలిగారని కూడా ప్రచారం జరుగుతోంది.

ఉదాహరణకు కావలి నియోజకవర్గంలో 28 సొసైటీలుండగా వాటిలో 177 సొసైటీలుంటే, 82 కి తగ్గిస్తారట; అంటే 46 కార్యనిర్వాహక సంఘాలు రద్దవుతాయన్నమాట; అదే రకంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని

-గారవ 10వ పేజీలో

కార్లబారు పెరిగింది-స్తోత్రపాఠాలు హెచ్చాయి!

జిల్లాలో రెవిన్యూమంత్రి జైత్రయాత్ర మాత్రం పూర్తయింది. ఆయన సాధించిన పర్యటనలు సాధించి పోయింది. పోలీసుల హడావిడి పెరిగింది. గెస్ట్‌హౌస్‌లు ఆక్రమణలో బిజీబిజీ అయిపోతున్నాయి. ఎప్పుడూ మంత్రి ముఖం చూడని అధికారులంతా ఆయన కమ్మదనాన్ని ఎప్పుడూలేని ప్రవర్తనలో 'అధికార గీర' స్పష్టంగా వ్యక్తమౌతూంది. జిల్లాలో ఈ ఒకటిరెండురోజులలో ఆయన చేసిన వాగ్దానాలు, గత శాసనసభ్యులో ఎన్టీఆర్ కూడా చేసిపుండకపోవడం ఆశ్చర్యకరమే కాదు. ఆడగనివాడు పాపాత్ముడు- కొండమీద కోతికిరీటంపెట్టామని అంటున్నారు.

మంత్రిగారి పర్యటనా ముగిసిపోయింది. ఇప్పటివరకు ఆయన చేసిన, ఇక చేయబోతున్న శంకుస్థాపన ప్రారంభోత్సవాల వివరాలను తెలియజేయడం మాత్రం కావలసినంత ఉంది. ఇంకా 48 మండలాలు ఆయన పర్యటించవలసి ఉంది. ఆయన పర్యటనకు ముందు ఆయన ఎన్నికల నియోజకవర్గమైన కావలిలో ఆయన పర్యటన ఎన్నో ఆశలు రేకెత్తించింది. ఆయన ఎన్నో వాగ్దానాలు చేశారు. ఆయన పర్యటన ముగిసిన తరువాత ఆ ఆశలు ఆవిరైపోయాయి. ఆయన ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు. ఆయన పర్యటన ముగిసిన తరువాత ఆయన ఇచ్చిన వాగ్దానాలు ఏమయ్యాయో ఎవరికీ తెలియదు.

జిల్లాలో రెవిన్యూమంత్రి జైత్రయాత్ర

వెళ్ళినప్పుడూ ఘోరంగా శ్రీనివాసులరెడ్డి పర్యటనలు సాగాయి. మంత్రిమార్పులు ఉద్యోగాలు తీరం దాటిపోతుంటాయి. కానీ శుభసూచకంగా ఇంకా శివశంకర్, మంత్రాలయమొదలు; ఆయన జిల్లా కలెక్టర్, ఎం ఆర్ ఓ ఆయన్ను వెన్నంటి తిరుగుతున్నారు.

వెన్నంటి మెలగడానికి పోటీలు పడుతున్నారు, ఏగ్రామంపోయినా తప్పెట్లు, శాలువలు, కైట్లతో సూర్యోగిపోతూంది.

మంత్రిగారి పిలుపులూ ఎంతో హుందా. అతివినయప్రదర్శన ఆయనలో అప్పుడప్పుడూ కన్పించకపోలేదు. వరదలో వేగం, మాటలోపిసరు పెరగడమేకాదు,

ఇల్లు బాడుగకు యివ్వబడును

నెల్లూరు పట్టణమిట్ట L.I.C. ఆఫీసు వెనుకవైపు 1200 చ. అ. విస్తీర్ణములో 8 రూములు కలిగి ఆఫీసులకు సరిపడు ఇల్లు వారుగారు యివ్వబడును.

వివరములకు :

పి. సాయిబాబా

ఫోన్ : 53553



ప్లాటినం:

రామకృష్ణయ్యా ఇంజనీరింగ్ కం.

మెయిన్ ఏజెన్సీ వారుగా నెల్లూరు 524 001

జిల్లా వార్తలు

అర్కింపేట హత్య

మనుబోలు మండలం అర్కింపేట గ్రామంలో ఆదివారం సోదరులు సిద్ధయ్య అనే యువకుడ్ని గ్రామసమీపంలో దారుణంగా నరికి హత్యచేశారు. సిద్ధయ్య, అతని తల్లి ఎదో కుటుంబ కలహం విషయంలో ఇరుగుపొరుగువారు చూస్తుండగానే గొడ్డలితో నరికి చంపారు. ఈ ఘటనలో ఇంతలో ఏమి జరిగిందో వారందరికీ సిద్ధయ్యపైకోపంపెరిగి గర్జనారావులో ఒక్కటిచ్చారట. అతను మరిచిపోయారు.

గుంచర్లపాడు ఆరోగ్య కేంద్రం

అక్కడికూడా గుంచర్లపాడులో ఒక పబ్లిక్ హెల్త్ సెంటర్ ప్రారంభమైంది. ఆదివారంనాడు వైద్యాధికారి డాక్టర్ వై రవికుమారరెడ్డి దీనికి శ్రీకారం చుట్టారు. వర్చువల్ శ్రీ ఎమ్మెల్సీ వరప్రసాదరెడ్డి అధ్యక్షత వహించారు. వైద్యులు శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు, శ్రీ దూది సుబ్బయ్య, శ్రీ సాదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వాడ బస్సు ఆపండి

దక్షిణాదు మండలం సర్వాడ గ్రామానికి ఒక్కబస్సూ రావడంలేదట. ఇదివరకు రెండు బస్సులు వుండేవి

-గారవ 8వ పేజీలో




నెల్లూరుజిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

మెట్టా చంద్రశేఖరరెడ్డిగారు

పినాకిని గ్రామీణబ్యాంక్ డైరెక్టరుగా

నామినేట్ అయిన శుభసందర్భంలో వారికి

మా శుభాభినందనలు

తెలుపుతూ- ఇందుకు కారకులైన

పార్లమెంట్ సభ్యులు

శ్రీ రాయపాటి సాంబశివరావుగారికి,

రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డిగారికి

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

శ్రీ వాలిన సూర్య భాస్కరరావుగారికి

మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాము.

గునుపాటి రమేష్‌రెడ్డి

వైస్ ప్రెసిడెంట్, భర్తయువజన కాంగ్రెస్

వి. శ్రీనివాసులురెడ్డి

కాయింట్ సెక్రెటరీ, జిల్లా యువజన కాంగ్రెస్

వి. అక్కయ్య

మున్సిపల్ కౌన్సిలర్, స్టాండింగ్‌కమిటీ సభ్యులు, జిల్లా యువజన కాంగ్రెస్

టి. హెచ్. వి. మలయకుమార్

E. C. మెంబర్, జిల్లా యువజన కాంగ్రెస్,

యస్. వి. రమణయ్య.

జర్నలిస్టు చందా

చందా వివరాలు

వార్షిక చందా	రు. 60.00
అరు నెలలకు	35.00

విడి ప్రతి ఒక్కటీ పాతిక పైసలు.

వ్యాకటన

S 12.86 తేదిగల ఎక్స్‌ప్రెస్‌లో వేమ వారిళ్ళ మార్కపుర కంపెనీ వారి వ్యాపారం నిమిత్తం 2.8.1985 తేదిగల 20280 నెంబరుగల 18వ వార్షికోత్సవం సందర్భంగా ఈ వేడుకలు ఎవరూ కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా జరపాలని నిశ్చయించాము. కాని వరదు ఉగ్రరూపంతో వేమ దర్శనమిచ్చిన వరకు ఉగ్రరూపమే మా కార్యక్రమాలను రద్దుచేసినామని తెలియజేయుటకు చింతిస్తున్నాము. కనుక మా ఆహ్వానితులు ఎవరూ మమ్మల్ని క్షమించి

ఢిల్లీపర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలలో వ్యతిరేకతను పెంచిపెట్టారని పేరు వచ్చిందని వివరించాడు.

అక్బర్ రాజకీయ దిగ్గజములతో కూడిన మరొకబృందం మాజీ మంత్రి అజాద్ వంటి కేంద్ర నాయకులను కలిసి పరిస్థితి సమీక్షించింది. పి సి సి అధ్యక్షుల శ్రేణి ... సందేశం ... వారి వైఖరిపై ... ప్రజల సమస్యలను ... చెప్పారు.

ఢిల్లీలో అంత జరుగుతున్నా వెంగళ రావు మాత్రం తొందర పడకుండా ... "పి సి సి లో ... ఈ ఎమ్మెల్యేల ... అంటున్నారాయన. రాజీవ్ గాంధీ ... ప్రాంతంలో ... ఫలితంగా ... అయిన ...

మార్పులేమీ ఉండబోవని ఆయన చెప్తున్నారు.

అయితే వెంగళరావు ప్రతిపాదనలను ... దక్షిణ భారతదేశంలో కాంగ్రెస్ ... ఉత్తర భారతానికే పరిమితమైన ప్రాంతీయ పార్టీగా మిగిలిపోతున్నదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు ... ఆయన ఆంధ్రలో కాంగ్రెస్ ... భావిస్తున్నారు. దక్షిణ రాష్ట్రాలన్నిటిలోకి ఆంధ్రప్రదేశ్ లోనే కాంగ్రెస్ పార్టీ అధికంగా ... 1990 ... ఎన్నికలనాటికి పార్టీని ... పి సి సి లో ... మార్పులు ... భావిస్తున్నారు. ★

నైతిక బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ ప్రతిపక్షంగా విఫలమైనా ... వాపవం.

ముద్దుకృష్ణమనాయుడు ... మంత్రివర్గం ... "హీరో" ... ప్రతి ... చెప్పుకుంటున్నారు. ... చంద్రబాబు ... మొన్నటి మండల ఎన్నికలలో తన ప్రాంతంలో ... గెల్పించుకున్న ... చంద్రబాబు ప్రాంతంలో ఓటమిని ... చేశారని, అది ఆయనకు మనసు కష్టం కలిగించిందని ఎరిగినది.

అసెంబ్లీ ... అన్యాయం ... ముఖ్యమంత్రి ... మంత్రి ... అయిన ... చేస్తారు.

ముఖ్యమంత్రిని ధిక్కరిస్తారు అన్న దీ అనుమానంతో ఉన్న ప్రశ్న.

ఈ రాజీనామా పురంధంపల్లి ముద్దు కృష్ణమనాయుడు ... ఈ ... సీనియర్ రాజకీయ వాదులు ... పత్రికలకెక్కడం, ... పార్టీని ... నాయకుడు ... విషయమని వీరు వ్యాఖ్యా నిస్తున్నారు ★

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

నీరు ప్రమ్ముకొని ... కోలాయిపైపు ... అంటున్నారే. ... ఎమ్మెల్యే ... తోలో ... అవకాశమెక్కడ? ఇంత ... చెప్పాలా?

మునిసిపల్ ... మీకు ఓట్లు ... కావడం మానవత్వమైనా కాపాడరూదా?

గూడూరు —నవీన్.

కావలి ప్రి. డి. ము. కోర్టులో

E. P. No. 9 of 1983

O. S. No. 508 of 1979

పెరిశెట్టి శ్రీరాములు వగైరాలు —వాదులు

కొర్నిపాటి వెంకమ్మ —ప్రతివాది

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టువారి ఎదుట 27-4-87 తేదీన పగలు 11 గం నుండి బహిరంగవేలం వేయబడును. పాటదార్లు పై కోర్టున హాజరయి పాడుకొనవచ్చును.

షెడ్యూలు: నెల్లూరు జిల్లా, కావలి తాలూకా అన్నవరం గ్రామం ప్రతివాది (J. Dr.) కి హక్కు అనుభవము గల భూముల వివరం: (1) నం. 403 రు కట్టారాఖలా కొరు మాగాణి సర్వే నం. 497 రు య 1-90 టు లేక 0.769 హె. భూమి వాటి క్రయం రు.1900/- అమినా క్రయం | సర్కారు పాట | రు. 9500/- (2) నం 403 రు కట్టారాఖలా కొరు మాగాణి సర్వే నంబరు 480 య 0-94 టు లేక 0 38 హెక్టారుల భూమి. వాటి క్రయం రు. 940/- లు సర్కారు పాట (అమినా క్రయం) రు. 4700/-. (3) నం. 403 పట్టా ఖాతా కొరుమాగాణి సర్వే నం 481/1 ఎ రు. య0-80టు లేక 0,324హె. భూమి వాటి క్రయం రు. 800/- లు సర్కారు పాట (అమినా క్రయం) రు. 4000/- లు. (4) నం 403 రు పట్టాఖాతా కొరుమాగాణి సర్వే నెం. 481/1-B య 1-21 టు లేక 0.49 హెక్టారు భూమి వాటి క్రయం రూ 1210/-, సర్కారు పాట (అమినా క్రయం) రు 6050/. (5) నం.403 కట్టా ఖాతా కొరుమాగాణి సర్వే నం, 481/2-ఎ రు. య 0-55 టు లేక 0.227 హెక్టారు భూమి వాటి క్రయం రు. 550/- సర్కారు పాట (అమినా క్రయం) రు 2750/- లు.

-వి. ని. సుబ్రహ్మణ్యం, అడ్వకేటు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు ఆర్ టి.సి. బస్టాండు వెనుక కోదండ నగర్‌లో 23/1227/10-11 డోర్ నంబరులో 19 అంకణములు స్థలంలో క్రింద పైనా 19 అంకణముల మిద్దెకు కట్టబడి మరియు 38 అంకణముల స్థలంలో 42 అంకణముల కట్టబడి గల్గిన ఇల్లు అమ్మబడును.

పి. సుబ్బరామయ్య

ఆదే ఇంట్లో మిద్దెపై సంప్రదించండి.

శ్రీ కాళహస్తి ప్రధాన జిల్లా మునసబు వారి కోర్టులో

O. S. No. 31 of 1984

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ బి ఐ) శ్రీ కాళహస్తి —వాది

టి ఆదిరెడ్డి వగైరాలు —ప్రతివాదులు

4వ ప్రతివాది తాటిపర్తి గురమ్మ W/o. ఆదిరెడ్డి యాకలూరు వెంకటగిరి తాలూకా

పై దావాలో వాది ప్రతివాదులపై Hypothecation agreement deed of guarantee ... దావా దాఖలుచేసి సదరు 4వ ప్రతివాదికి దావా సమన్లు కోర్టు ద్వారాను పోస్టుద్వారాను పంపియు జారీకానందున 27-4 87 తేదీకి వకీల్ నోటీసు ... సర్వీసు నోటీసు వాయిదా వేసినారు. కనుక పై తారీఖున సదరు 4వ ప్రతివాది తగలు 10-30 గంటలకు పై కోర్టును హాజరుకానిచో ... ముందు దావాను తీర్మానించబడును.

—యద్దనపూడి సత్యనారాయణ అడ్వకేటు కాళహస్తి

శ్రీ కామాక్షి రియల్ ఎస్టేట్స్

నెల్లూరు నుండి మద్రాసుపోవు G. T. Road ... రు. 3000/- లకు 3 అంకణాల ఇంటి స్థలం "డ్రా" ద్వారా లభించును.

వివరములకు :

L. S. MALLIKARJUNA RAO

C/o. Head Post Office, NELLORE.

Indicare Medical Disposables Limited,

15/818, James Garden, Nellore, A.P.

For our Industrial Unit coming up at village Venkatachalam, Nellore District under collaboration from Hampden International Limited of U S A We require the following personel for immediate appointment

1) COMPANY SECRETARY : with an experience of atleast 10 years as company secretary of limited company.
2) SECURITY OFFICER : Retired Military Officer of rank not lower than captain should be fluent in local language (Telugu)
3) CIVIL SUPERVISOR : Diploma Holder in Civil Engineering with 5 years experience at construction sites involving R.C.C. works.
4) ACCOUNT ASSISTANTS : B. Com. with 5 years experience as account Clerks.
5) STENOGRAPHER : Conversant with short hand with an experience of 5 years.

Salary and perks will be the best available in the industry. Please send your application with bio-data within 7 days from the date of this advertisement to-

MANAGING DIRECTOR

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక & సాంకేతిక సంప్రదింపుల సంస్థ (APITCO) హైదరాబాదు

జిల్లా పరిశ్రమల కేంద్రము. నెల్లూరు

ప్రోత్సాహక మహిళా పారిశ్రామిక వేత్తలకు

స్వయం ఉపాధికొరకు పరిశ్రమలు లేదా వ్యాపారసంస్థలు స్థాపించుకోనుటకు

ప్రోత్సాహిక పారిశ్రామికాభివృద్ధి శిక్షణా కార్యక్రమము (EDP)

(Entreprencurial Development Programme)

భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు (IDBI) ... ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక & సాంకేతిక సంప్రదింపుల సంస్థ (APITCO) హైదరాబాద్ వారు నెల్లూరులో ప్రత్యేకంగా మహిళా పారిశ్రామిక వేత్తలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించదలచినారు.

ఈ పథకముయొక్క ముఖ్యోద్దేశములు:

1. మీ వనరులకు అనుకూలంగా పరిశ్రమలను ఎన్నుకొనవచ్చును.
2. ప్రాజెక్టు నివేదిక APSFC or Bank ... సహాయం ... అనుకూలంగా తయారుచేసుకొనవచ్చును.
3. పరిశ్రమను స్థాపించుటకు అవసరమయ్యే ఫార్మాలిటీలను పూర్తి చేయుటకు
4. పరిశ్రమ స్థాపనకు, నిర్వహణకు అవసరమైన శిక్షణ ఇవ్వబడును.

ఈ కార్యక్రమం దిగువ షెడ్యూలు ప్రకారం జరుగుతుంది.

మే 18, 1987 నుండి జూన్ 27, 98, వరకు

అర్హతలు: 1. కనీస విద్యార్హత 10 తరగతి (SSC) పాసయి వుండాలి.
2. 21-35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి వుండాలి
3. ...
4. 6 వారాలపాటు శిక్షణా కార్యక్రమానికి హాజరుకాగలగాలి.
5. అవసరమైన కనీస వాటా మూలధనం కల్గివుండాలి.

పై అర్హతలుగల్గి ఆసక్తిగల ... జిల్లా పరిశ్రమల కేంద్రము ఆంధ్రకేసరి నగర్, నెల్లూరు-524 004, వారికి పంపవలెను.

దరఖాస్తు చేయుటకు చివరితేది , 5-5-87

ఇతర వివరములకు :

యం. చంద్రశేఖర రావు, ట్రైనింగ్ కో ఆర్డినేటర్ (APITCO)

C/o. జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రము. ఆంధ్ర కేసరినగర్, నెల్లూరు-524 004

● ఉత్తరక్రియలు ●



నా తండ్రి

గడ్డం లక్ష్మీనారపరెడ్డి గారు

?.4.87 తేదీ గురువారం స్వర్గస్థులైనారు.

వారి ఉత్తరక్రియలు

23.4.87 తేదీ గురువారం

మహమ్మదాపురంలో మా స్వగృహమున జరుగును.

-డా. గడ్డం దశరథరామరెడ్డి

కోడలు : శోభ్య.

కుమార్తెలు : గుండాల శ్రీదేవి, కోటు లక్ష్మీకాంతమ్మ.

అల్లుళ్ళు : ,, చంద్రశేఖరరెడ్డి ,, సుబ్బారెడ్డి

ఇతర కుటుంబ సభ్యులు.

వివాదాలు పరిష్కారాలు

పెన్షనుకు వయోపరిమితి

ఒకరు రిటైర్ అవ్వడానికి కొద్దిరోజుల ముందు చనిపోతే వారి కుటుంబానికి పెన్షన్ ఇవ్వడానికి వయోపరిమితి ఏమైనా ఉందా? ఉంటే ఎంత? దీనిపై వివరాలు తెలియజేయగలరు.

ఉద్యోగి ఏ రోజు చనిపోయినా వారి కుటుంబానికి పెన్షన్ ఇవ్వడానికి వయోపరిమితి ఏమీ లేదు. ఉద్యోగి చనిపోయిన తేదీ నాటికి అతడు ఎంత సర్వీసు పూర్తి చేసాడో దాన్ని బట్టి పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు ఒక ఉద్యోగి 10 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి 11వ సంవత్సరంలో ఉండగా చనిపోతే అతడు 10 సంవత్సరాల సర్వీసుకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. అతడు 11 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి 12వ సంవత్సరంలో ఉండగా చనిపోతే అతడు 11 సంవత్సరాల సర్వీసుకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఇలా ఎంత సర్వీసు పూర్తి చేసి ఎన్ని సంవత్సరాలలో చనిపోతే అంత సర్వీసుకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఉద్యోగి చనిపోయిన తేదీ నాటికి అతడు ఎంత సర్వీసు పూర్తి చేసాడో అంత సర్వీసుకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఉద్యోగి చనిపోయిన తేదీ నాటికి అతడు ఎంత సర్వీసు పూర్తి చేసాడో అంత సర్వీసుకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది.

వ్యానవర్లరి

మా తాతగారి వ్యానవర్లరి కొంత కొంత ఉదారపుత్రులకు గ్రంథమిచ్చారట. ఇప్పుడు ఆ గ్రంథం మా యిద్దరి పేరిటమయింది!

వెంగళప్ప ఎందుకేమి ఆయనకు ఇంత ఉదారత వచ్చిందో! మా తాతగారు ఏమి చెప్పినా వినరు. ఆ గ్రంథం మాకు ఇవ్వడానికి ఆయన ఒప్పుకోరు. ఏమి చేయాలి?

కోదండరామస్వామి తిరునాళ్ళ

(లేనంబుపాడు)

ఈ కరపత్రం చేతికి అందిన వారం రోజులలోపల మా గ్రామంలో కోదండరామస్వామి తిరునాళ్ళ మహోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ఈ క్రింది కార్యక్రమాలు జరుగుతాయి.

1. ధ్వజారోహణం
2. పుష్పయాగం
3. పల్లకీ సేవ
4. రథోత్సవం
5. తెప్పోత్సవం
6. ఆర్కెస్ట్రా
7. హరికథ
8. బుర్రకథ
9. నాటకం
10. సినిమా

ఈ కార్యక్రమాలకు అందరూ విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన.

ఇట్లు
ధర్మకర్తలు

అన్న రామారావు

ప్రజల దృష్టిలో నిజమైన ప్రేమ అన్నదమ్ములు ఎలా ఉండాలో ఆదర్శంగా నిలిచిన రామారావు, నాగేశ్వరరావు అన్నదమ్ముల అనుబంధం

తమను ప్రచారానికి పిలవలేదని తారలంతా జలగంపై అలిగారు!

[illegible]

మా మద్రాసు సినిమా ప్రతినిధి

[illegible]

...దర్శకుడుగా సిద్ధం చేశారు.

కె.ఎస్.ఆర్.దాస్ డైరెక్షన్‌లో "ముద్దాయి" గా కృష్ణ

వెంకటగిరి వాస్తవ్యుడైన కె. ఎస్. ఆర్. దాస్ దక్షిణ సాంకేతిక నిపుణుడు, దర్శకుడు. ఈయన దర్శకత్వంలో కృష్ణ నటించిన చాలా చిత్రాలు హిట్స్ అయ్యాయి. ఇప్పుడు ఏరి కోరి వేసవిలో కృష్ణ, విజయశాంతి, రాధ, శరత్‌బాబు కన్నడ ప్రభాకర్, ఊర్వశి శారద మున్నగువారు "ముద్దాయి" చిత్రంలో నటించారు. నిర్మాత : వడ్డే వారి... డైరెక్టర్: కె.ఎస్.ఆర్.దాస్ ఆయన ఎడిటింగ్‌లో నిష్ణాతుడైనందువల్ల ... [illegible] నిర్మాత ... [illegible]

ఎస్. గోపాలరెడ్డి చిత్రాలు

"యువ్వ గోపాలుడు" చిత్రం ఎన్. టి. ఆర్. జన్మదినం. గోపాలరెడ్డి కుమారుడు భార్గవ జన్మదినం అయిన మే 28 న విడుదల వుతుంది. ఇందులో బాలకృష్ణ, విజయశాంతి, శోభన, జయచిత్ర, రావు గోపాలరావు, గొల్లపూడి మారుతీరావు, వై. విజయ నటించారు. మాటలు: గణేష్ పాత్రో, మ్యూజిక్: కె.వి. మహదేవన్, దర్శకుడు: కోడి రామకృష్ణ

ఆగస్టు, సెప్టెంబరులలో షూటింగ్ జరిగే భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ 9 వ చిత్రంలో నాగార్జున హీరో, శోభన హీరోయిన్.

పి. చంద్రశేఖరరెడ్డి డైరెక్షన్‌లో కృష్ణ నటించే ముద్దుబిడ్డ

తెలుగులో పి. చంద్రశేఖరరెడ్డి డైరెక్షన్‌లో కృష్ణ నటించిన "...", బంగారుభూమి, అల్లుడుగారు, పాడిపంటలు, బంగారు గాపురం, నాపిలుపే ప్రభంజనం చిత్రాలు హిట్స్ అయ్యాయి. ఇప్పుడు వీళ్ళిద్దరితో రాబోయే కొత్త చిత్రం 'ముద్దుబిడ్డ' ఇది మే 31 తారీఖున కృష్ణ పుట్టినరోజున ప్రారంభమవుతుంది. ఇందులో రజని, కోట శ్రీనివాసరావు, సూర్యప్రసాద్ గుమ్మడి, రంగనాథ్ గిరిబాబు, వేణు, వై విజయ అన్నపూర్ణ నటిస్తారు. కథ, మాటలు కొమ్మనాపల్లి

—కొరవ 11వ పేజీలో



'మరణ శాసనం'లో జయమాలిని.

దాసరివారి మరో చెత్త చిత్రం "నేనే రాజు నేనే మంత్రి"

అర్థంతర్థంలేని కథను అనవసర సరదాలంతో కూడిన పాటలతో, క్యాన్సర్ అనబడే కుప్పిగంతులతో, వెకిలితనపు హాస్యంతో, లోపభూయిష్టమైన పాత్రల చిత్రీకరణతో, దర్శకుడు దాసరి నారాయణరావు భ్రష్టుపట్టించిన చిత్రం "నేనే రాజు నేనే మంత్రి".

జమిందార్ వంశానికి చెందిన రాజేంద్రవరదుడు, సంస్కారం లేని మూర్ఖుడు. అయినప్పటికీ పూర్తిగా మార్చి తనే పెళ్ళిచేసుకుంటానంటుంది రూపాదేవి తన తండ్రితో. రూపాదేవి తండ్రి రాజేంద్రను మార్చేందుకు ధర్మ అనే తన మనిషిని పంపుతాడు. ఆమె రాజేంద్రను తన తెలివితేటలతో మారుస్తుంది. అతను ధర్మను ప్రేమిస్తాడు ధర్మ రూపకోసం రాజేంద్రంటే ఇష్టంలేనట్లు నాటకమాడుతుంది. అది నాటకమని తెలిసి గట్టిగా రాజేంద్ర ఆమెను బలవంతంగా అనుభవిస్తాడు. ధర్మకోసం రూప గిరిప్రసాద్‌ను పెళ్ళిచేసుకుంటుంది ... [illegible]

చిత్ర సమీక్ష

* * *

ఎల్. వి. రావు

[illegible]

—కొరవ 11వ పేజీలో



బైండింగ్ వైర్ & H.B. స్టీల్ వైర్

4 గేజి నుండి 20 గేజి వరకు ఎంతకావలసినా హోల్‌సేల్‌గాను రీటెయిల్‌గాను సరసమైన ధరలకు లభించును.

దేవరాయ వైర్స్ లిమిటెడ్

ఎ-1, ఎ. పి. ఇండస్ట్రియల్ ఎస్టేట్

కర్నూల్ రోడ్డు-ఒంగోలు-523 002

ఫోను: ఆఫీసు 3112 రెసి: 3110

N B K R Institute of Science & Technology

VIDYANAGAR - 524 413, Nellore Dt. (A. P.)
(Advertisement No. 1/87)

Applications are invited for the following posts:

1. Medical officer.
2. Library Assistant.
3. Clerk - cum - Typist.
4. Stenographer/Steno - Typist,
5. Laboratory Assistant.
6. Mechanic (Radio Mechanic)
7. Electrician.
8. Supervisor.
9. Driver.
10. Watchman - cum - Mali.
11. Sweeper - cum - Scavenger.

Detailed Particulars regarding qualification, experience, scale of pay etc., can be obtained from the Principal on request which should be accompanied by a self-addressed stamped (0·60 paise) envelope of size 22.5×9.5 Cms.

Eligible applicants may submit their applications on plain paper to reach the principal on or before 18th May, 1987.

Vidyanagar
4-4-1987.

N. PADMANABHA REDDY,
Correspondent.

శ్రద్ధాంజలి



మా మిత్రుడు

యాదవల్లి రామలింగారెడ్డి B.A.Litt.B.L.

ముదివర్తి

28-3-87 తేది శనివారం అకస్మికంగా మాకు దూరమైనారు. ఆయన ఆత్మకు చిరశాంతి కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కొండూరు శ్రీనివాసులురెడ్డి — పాల్చూరి కమలాకరరెడ్డి

నాదెళ్ళ సత్యనారాయణమూర్తి — తిమ్మిరెడ్డి రమేష్‌కుమార్‌రెడ్డి

సి. ఆర్. కృష్ణారెడ్డి

నెల్లూరు క్లబ్, దర్గామిట్ట-నెల్లూరు.

ఫోన్ నం. 6567

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనికి 10-5-87 తేదిసాయంకాలము 7 గం॥ లోపల టెండర్లు స్వీకరింపబడును.

టెండర్ పెద్యూళ్ళు కొనుగోలుకు రూ. 1000/-లు ఫీజుతో తేది 3-5-87 లోపల దరఖాస్తులు పెట్టుకొనవలయును. షెడ్యూళ్ళు తేది 6-5-87 నుండి క్లబ్ పనిచేయువేళలలో యివ్వబడును. షెడ్యూళ్ళు కొరకు దరఖాస్తు పెట్టుకొనువారు ప్రభుత్వ ఇంజనీరింగ్ శాఖలలో కనీసము రెండవ తరగతి కంట్రాక్టర్లుగా వుండవలయును. అందుకు తగిన సర్టిఫికెట్లు దరఖాస్తుతో జతపరచవలయును. టెండర్లు తేది 10-5-87 సాయంకాలం 8 గంటలకు గౌరవ కార్యదర్శిగారిచేతగాని లేక వారిచే అనుమతింపబడిన వారిచేతగాని తెరువబడును.

పని పేరు	అంచనా	టెండరు డిపాజిట్టు
ప్రస్తుతము వున్న క్లబ్ భవనము మొదటి అంతస్థులో గదుల నిర్మాణం మరియు వరండా స్లాబ్ వేయుట వగైరా పనులు	2 లక్షలు	5000/-

డిపాజిట్టు రుసుము క్లబ్ కార్యదర్శి పేరట బ్యాంకులో డి. డి. ద్వారా చెల్లించి జతపరచవలయును. ఇతర వివరములు క్లబ్ పనిచేయు వేళలో పొందవచ్చును.

ఎం. రామసుబ్బారెడ్డి

గౌరవ కార్యదర్శి



ఢిల్లీపోకకారణం (1వ పేజీ తరువాయి)

వల్ల దక్కుతుంది నాయకత్వంపదవి దం తగ అంటున్నారు.

అదీగాక ఇప్పుడు ఢిల్లీలో పరిస్థితి లేమిటి? వీరు చెప్పేది విసే స్థితిలో ఎవరున్నారు అనేది పరిశీలించాల్సిన ప్రశ్న. ప్రధాని, కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన రాజీవ్ గాంధీయే రాజకీయ సుడిగుండంలో వున్నారు. పేర్ ఫాక్స్ వ్యవహారం, ఆయుధకొనుగోలు కమీషన్ వ్యవహారం, వి. పి. సింగ్ రాజీనామాలతో రాజీవ్ గాంధీ ప్రతిష్ఠ అడుగుకు దిగింది. ఇతర అగ్రనాయకులందరూ ఆందోళనతో సతమతమైపోతున్నారు. ఆటువంటి క్లిష్టపరిస్థితుల్లో వీరిని చూసేదెవరు? స్థిమితంగా వినేదెవరనేది ప్రశ్న. ఎంతవరకంటే తెప్పరిల్లుకొనిపోయిన ఏ జ్ఞాతకపత్రాలు మూసినారు ఫోటోదారు వంటి పెద్దలను నమ్మినందుకే వీరు దర్శిం పెట్టి గృహోన్ముఖులు కావలసిందే! అంతవరకైనా ఏ ఏ గో గూడుకట్టుకొనివున్న అక్కసు కాస్త వదలుతుంది గదా!

ఈ వర్గాన్ని ఏ పేరుతో పిలవాలో తెలియడంలేదు. కావననభ్యుల వర్గం అందామా అంటే ఒక కావన సభ్యుడు పూర్తిగా వీరితో నడుస్తున్నట్టులేదు; సంజీవరెడ్డి వర్గమందామా అంటే ఆయన రెండు అభిప్రాయాలలో వున్నాడని వినికిడి; జిల్లా కాంగ్రెస్ అధికార వర్గం అందామా అంటే సుబ్బారెడ్డిగారు అధ్యక్షతకు రాజీనామాపత్రంసమర్పించి వున్నారు; అసంతృప్తి వర్గమనడం సరిగావుంటుందా, లేక జనార్దనరెడ్డి వ్యతిరేకవర్గం అనడం సముచితంగా వుంటుందా?

పేరు ఏదైనాకానివ్వండి ఆ వర్గం జిల్లా ప్రజాపరిషత్తు ఎన్నికతర్వాత ఒక ప్రచారం ప్రారంభించిందట. కాంగ్రెస్ అభ్యర్థి రాజమోహనరెడ్డి అయితే గెల్చి వుండేవాడని-ఆవర్గంలోని ప్రతి ఒక్కరు చెప్తున్నారట. ఆనం సంజీవరెడ్డిగారు కూడా అవిశ్రాంతంగా అదే ప్రచారం చేస్తున్నారట. ఈ ప్రచారం, వాసన విచిత్రంగా కనిపిస్తాయి. అతను రాజమోహనరెడ్డిగాని, జె. కె. రెడ్డిగాని, మరొకరుగాని పార్టీబలంతో, పార్టీనాయకులు కార్యకర్తల కృషితో గెలవాలి. అంతే గాని వ్యక్తుల తారతమ్యమేమిటి? ఎవరు అభ్యర్థి అయినా జిల్లా వ్యాప్తమైన ప్రచారంజరిగిన్నాం కలవారు సాధారణంగా వుండరుకదా! తెలుగుదేశం అభ్యర్థి శ్రీ బేగ వారసింహారెడ్డిగారిపేరు పొదలకూరు ప్రాంతంలోతప్ప జిల్లాలోని ఇతరప్రాంతాలలో ఎందరికి తెలుసు? అయినా పార్టీబలం, ప్రభుత్వ బలుకు బడి, కార్యకర్తలకృషి అన్నీ కలిస్తే ఆయన గెలవగలిగారు. కాంగ్రెస్ అధికారంలో లేకపోయినా, జిల్లాలోని కాంగ్రెస్ ముఖ్యులందరూ ఆరమరికలు లేకుండా గట్టిగా నమ్మిగా పనిచేసివుంటే అభ్యర్థి ఎవరైనా విజయంపొందే అవకాశం వుండేది కాదంటారా? మండలాలలో మెజారిటీ కాంగ్రెస్‌కు వచ్చివుంటే కాదంటారా? నిరులలోపము, కృషిలోపంవల్లే కాంగ్రెస్ దెబ్బతిన్నదనడం సముచితంగా వుంటుందిగాని, అభ్యర్థి ఫలానివాడైతే గెల్చివుండేవాడు అనడం సరైనవాదంగా వుండదు.

ఈ వర్గం రాజమోహనరెడ్డి అయితే గెల్చివుండును అని ప్రచారం చేస్తున్నదంటే దానివెనుక దురుద్దేశ్యాలు వున్నాయని భావించడానికి అస్కారంలేదా? అభ్యర్థిని మార్చివేయడంవల్లే ఓడిపోయామని ఆరోపించడమంటే ప్రజలదృష్టిలో, ఢిల్లీ కాంగ్రెస్ నాయకుల దృష్టిలో నెంగళూరుగారిని జనార్దనరెడ్డిగారిని అప్రతిష్ట పాలుగావించాలనే దురుద్దేశంకన్నా మరొకటి వుంటుందనుకోలేము. సంజీవరెడ్డిగారు ఇలా ఢిల్లీకి పరిగెట్టుకొనిపోయారంటే ఈ పని తకార్య నిర్వహణకేగదా! ఎ. ఐ. సి. సి. సభ్యుడుగా వుండి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో ఏ విధంగా పాల్గొన్నారు పార్టీకి విధంగా ఉపకారం చేసింది ఢిల్లీవరకు రాయబారంగానో, మెమొరాండంగానో తీసుకపోయేవారులేరు కాబట్టి సంజీవరెడ్డిగారు ఈనాడు కాంగ్రెస్ నాయకుడుగా ఢిల్లీకి పోగలిగారు గాని, లేకుంటే ఆయనకు ఆ అవకాశం ఎక్కడిది?

వీరి ప్రచారాన్ని బట్టి ఇంకొకవిధంగా భావించినా పొరపాటుకాబోదు. రాజమోహనరెడ్డి అయితే గెల్చివుండేవాడు అని ముక్తకంఠంతో ఎడతెగని ప్రచారం చేస్తున్నారంటే తమవాదం నిజమని రుజువుచేయడానికి తమతమ ప్రాంతాల్లో జె. కె. రెడ్డికి వ్యతిరేకంగా చేయక పోవడమో, లేక కల్యపారత్యంగా పని చేయడమో జరిగిందనుకోవడము పొరపాటవుతుందా?

ఇప్పటికే అందరూ పతనమైపోయారు; వంస్థమా పతనంచేశారు. ఇకనైనా వివేకంతో ప్రవర్తించి, తమ రాజకీయ పునరికోసమైనా ఐక్యంగా వ్యవహరించుటకు ప్రయత్నించడం బాగుంటుంది. లేకుంటే జిల్లాలో అతీతాదిగా వున్న కాంగ్రెసు అభిమానులకు ద్రోహం చేసినవారవుతారు. —మా రా. క.

సొసైటీలు (6వ పేజీ తరువాయి)

16 మండలాలలో 101 సొసైటీలుగాను 85 యధాతధంగా కొనసాగుతున్నాయి. ఈ శాతం 84 పైనే!

మంత్రిగారికి మరీ ముఖ్యమైన చిల్లకూరు, బాలాయపల్లె, సూళ్ళూరుపేట మండలాలలో ఒక్క సొసైటీ రద్దుకాలేదు. కోట, చిట్టమూరు, కొరకారిపత్రం, తడ, వాకాడు మండలాలలో కంటినిండి తుడుపుగా ఒక్కొక్కటి ఎత్తివేశారు. అంతెందుకు, మంత్రిగారి ప్రియమిత్రుడు తెలవాడ పాపిరెడ్డిగారి జన్మిరాజ్యంలో మూడు సొసైటీలుంటే, ఒక్కటీ తాకలేదు.

అదే ఉత్తరాదికివస్తే యానాదిరెడ్డిని దెబ్బతీయడానికి కావలి, కావలిలోని 12 సొసైటీలను రెండుగా కుదించారు. అవంటారిని, కాంగ్రెసీయులను కలిపి కొట్టకానికి నెల్లూరులోని 11, పొదలకూరులోని 12 సొసైటీల సంఖ్య నాలుగేసిగా నిర్ణయించారు ఉత్తరవుకట్టు దాదాపు ప్రతి మండలంలో సొసైటీల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం అవకతవకగా, అబందరగా జరిగిందన్న ఆరోపణ విన వస్తున్నది. అధికారులు చెబుతున్న ప్రతి సొసైటీనుంచి అభ్యంతరాలు కుప్పతెప్పలుగా వచ్చిపడుతున్నాయి కాని వాటిని కనీసం పరిశీలించి చూస్తారన్న నమ్మకంకూడా ఎవరికీ లేదు.

సొసైటీలరద్దు ఒక్కటేకాదు, వున్నవాటి ప్రకారం కార్యాలయాల నిర్ణయం, వాటిలో విలీనంచేసిన ఇతర సొసైటీల కేటాయింపుకూడా రాజకీయ దురుద్దేశ్య పూరితంగా జరిగాయన్న ఆరోపణ సైతం వినవస్తోంది. నెల్లూరు మండలంలోని గుండ్లపాలెం సొసైటీ విషయమే తీసుకుంటే, దానితో కలిపివేసిన పాళెం, మారాజ గూడూరు, అల్లీపురం, ఆమంచర్లకనుపర్తిపాడు సొసైటీలను కలిపారు. గుండ్లపాలెం, కలిపివేసిన సొసైటీలు అర్థికంగా బలిష్టమైనవి వాటిలో ఇక ఈ ఒకటి కలిపితే అందరికీ కష్టమేకదా, అదీగాక ఎక్కడ గుండ్లపాలెం ఎక్కడ ఆమంచర్ల? ఈ సమస్య రాలా సొసైటీలకు ఏర్పడుతున్నట్లు చెప్పవచ్చు!

మరుపూరు గ్రామాన్ని 15 కిలో మీటర్ల దూరంలోని మొగళ్ళూరులో కలిపారు; ప్రత్యక్షేషన్న పురుకల్లు సొసైటీలో కల్పలేదు. చిలకుట్టూరును తీసుకవెళ్ళి పంద్లూరు సొసైటీలో విలీనం చేశారు. పెదిచెర్ల గ్రామాన్ని చెన్నూరుతో కలిపారు. ఇవన్నీ ఒకదానికొకటి దూరంగా వున్నవి. సంబంధంలేని గ్రామాలు.

ఉత్తరభాగం సొసైటీలతో 20, 25 గ్రామాలను కూడ ఒక సొసైటీలో విలీనం చేస్తే దక్షిణపు కట్టు సూరు వారుకు ఊళ్ళతో ఒక సొసైటీని తయారుచేశారు. అవినీతికోసం పల్చిపోయి, విచారణలు కూడా జరిగిన కమ్మపాలెం, కొరవానిపత్రం వంటి సొసైటీలను యధాతథంగా కొనసాగించడం విచిత్రం.

మొత్తంమీద సొసైటీల విలీనం ఒక ప్రహసనంగా, రాజకీయ దుర్మార్గంగా జరిగింది. కలెక్టరుగారు ప్రతిసొసైటీని విడివిడిగా పరిశీలించి ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడల్లా సర్దుబాట్లు చేయడం అవసరం, లేకుంటే జిల్లాలో అలజడి రేగుతుంది.

★

సందడి

ముహూర్తములు

మే 15, 16, 20 తేదులలో వివాహములు మరియు గృహవాస్తు శుభకార్యములు చేయవచ్చు.

ఏప్రెల్ తిథులు

18 శని పంచమి రా 11-37 గం. వ.
19 ఆది షష్టి రా 9-19 గం వ.
20 సోమ సప్తమి సా 6-30 గం. వ.
21 మంగళ అష్టమి సా 4-16 గం వ.
22 బుధ నవమి వ 1-52 గం. వ.
23 గురు దశమి వ 11-50 గం. వ
24 శుక్ర ఏకాదశి వ 9-48 గం వ.

—[illegible] వేంకటేశ్వరశాస్త్రి

మీ సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్‌లు, వగైరాలకు మీరు ఇచ్చినవెంటనే మా

ఆటో జెరాక్స్‌నందు

విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడినప్పటికీ, జనరేటరు సౌకర్యముతో ప్రింటు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్

రాధాథియేటరు ఎదురు-నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649



ఆత్మకూరు మండలం ఓట్ల వివరం

ఆత్మకూరు మండలం ప్రజా పరిషత్తు ఓట్ల వివరం బూతులవారీగా దిగువ ఇస్తున్నాము.

బూతు పేరు	తె.దే	కాం.	బిజెపి
బోయిలచెర్లపాడు	101	104	162
గంధవేడు	49	231	111
ఎన్నెవాడ	150	271	42
అనవేడు	47	353	1
జంగాలపల్లి	35	23	228
కోయిల్లపిడుమెర్ల	249	75	52
..	232	75	47
నమిలిపాడు	25	3	164
వెల్లూరుపాళెం	97	20	340
పేరారెడ్డిపల్లి	113	90	256
నారంపేట	121	44	57
కరటంపాడు	199	53	107
..	222	157	93
పాతావిపల్లె	179	70	123
బసవరాజుపాళెం	308	38	218
రామస్వామిపల్లె	115	154	111
..	147	188	101
మహిమలూరు	430	61	155
..	445	53	150
నాగులపాడు	58	317	10
చెర్లో ఎడవల్లి	301	156	35
రాపూరుకోట	19	60	124
వెంకటరావుపల్లె	198	55	274
..	236	25	36
వాశిలి	193	83	300
..	197	90	275
ఆత్మకూరు	216	267	72
..	229	262	80
..	335	254	62
..	423	216	30
..	419	197	88
..	321	186	139
..	335	140	71
..	331	211	92
..	236	186	119
..	224	194	97
..	173	188	23
..	206	178	22
దువ్వూరుపాడు	109	160	42
అశ్వనీపురం	166	90	50
రేవూరు	252	180	175
బందారుపల్లె	97	72	279
కనుపూరుపల్లె	50	78	279
మొరగళ్ళ	104	183	318
నల్లపరెడ్డిపల్లె	203	153	120
బట్టేపాడు	38	393	18
..	28	417	2
అప్పారావుపాళెం	167	88	320
..	152	91	271
పోస్టల్ ఓట్లు	135	91	11

నెల్లూరు సంగతులు

(4వ పేజీ తరువాయి)

శ్రీ మోపూరు, శ్రీ తిక్కవరపు వెంకటేశ్వర్లు, శ్రీ కె. కోటేశ్వరరావు, శ్రీ జయంపు కృష్ణ తదితరులు ప్రసంగించారు. కళా మందిర్ స్థాపకుడు శ్రీ దాశరథి స్వాగత వందనాలు చెప్పారు.

బి. సి. ల సదస్సు

అం. ప్ర. వెనుకబడిన తరగతులవారి సదస్సు 19, 20 తేదీలలో నెల్లూరు పత్తెంవీధిలో జరుగుతుంది. రాష్ట్ర నలుమూలలనుంచి ప్రతినిధులు వస్తున్నారని శ్రీ మంతు వెంకటేశ్వర్లు చెప్పారు.

కళాభారతి ఉగాది

'కళాభారతి' ఆధ్వర్యంలో 29 తేదీ ఉగాది ఉత్సవాలు జరిగాయి. కవిసమ్మేళనంలో సురభి నరసింహం కృష్ణ గోపాల్, మైథిలి, శేషగిరిశం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సినిమా రంగంలో ఇప్పుడిప్పుడే ప్రవేశిస్తున్న కవి శ్రీ వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. తర్వాత సన్మానాలు-శ్రీ ఇలపావులూరి కోటేశ్వర రావు, సంగీత కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎస్. సూర్యారావు, శ్రీ కోట సుబ్రహ్మణ్యం, శ్రీ వేదాంతం పూర్ణచంద్ర రావు, శ్రీ రేబాల రమణ తదితరులను కళాభారతినిర్వాహకుడు శ్రీ ఎం. శంకర ప్రసాద్ సన్మానించారు. శ్రీ హనుమంత రావు స్వాగతం, శ్రీ కృష్ణగోపాల్ వందనాలు చెప్పారు.

మిథ్య

(4 వ పేజీ తరువాయి)

అవన్నీ మిథ్యకాదా!
ఉభయదేశాలమధ్య ద్వైపాక్షిక
సంబంధాలూ, మైత్రి, గట్రా మిథ్యకాదా!
ఏదేశానికాదేశం ఆయుధాలకి
కూడబెట్టుకుంటూ
పదేపదే వల్లిస్తోన్న శాంతిమంత్రం
మిథ్యకాదా!
అంతెందుకు, జాగ్రఫీలో చదువుకొనే
"భూమధ్యరేఖ" మిథ్యకాదా!
అనునిత్యం చూస్తున్న ఆదిత్యుని
ఉదయాస్తమానాలు మిథ్యకాదా!
సమస్యలలో కాలిపెట్టి ఆపైన
భూమాతలుపైన పడి ఆపైన
విశ్వాంతరాళంలో భూమి ఆపైన
అవన్నీ మిథ్యకాదా!
అన్నీ మిథ్యలంటూను
'తత్వం మిథ్య' 'తత్వం మిథ్య' అనుకుంటూ
'మిథ్య' 'మిథ్య'ను వదాలుచేయటం
తలమానికమైన మిథ్య కాదా!
ప్రపంచాన్ని వాదంతో గెలిచి,
తెలిసి ఆదిశంకరుడన్నమాట
'జగన్మిథ్య' అని-
ప్రపంచంలో ఓడిపోయి, తాగి
దేవదాసుచేసిన తర్జుమా
'జగమే మాయ' అని!
తెలిసి అన్నా
తాగి అన్నా
నిజమదే మరి!
ఈ నిజాన్ని మిథ్యగా నిరూపించాలని
నానాత్రయపడిన వాళ్ళంతా
మధ్యలోనే మిథ్యలోకి
జారుకున్నారు మరి!

★

వెక్కిరిస్తున్నాయి

(4 వ పేజీ తరువాయి)

తలుక్కుమన్న
శీర్షికాలను,
ఉత్తుత్తి
పత్రికాప్రకటనలను,
ప్రాంతీయ వార్తలను,
వెక్కిరిస్తున్నాయి
కసిదీరా
వెక్కిరిస్తున్నాయి.

గ్రంథావిష్కరణ

(4వ పేజీ తరువాయి)

సభకు వర్ధమాన సమాజ కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి స్వాగతవందనాలు చేసారు. వెంకురెడ్డితోపాటు, రచయిత శ్రీ రమణారెడ్డికూడా అందరికీ పేరుపేరునా ధన్యవాదాలర్పించారు. ★

చిత్ర సమీక్ష

(9 వ పేజీ తరువాయి)

మూర్ఖులెవరైనా వుంటారా? మీసాం త్యాగయ్యను మొదట రౌడీగా చూపించి తర్వాత పిరికివాడిలా చూపడం ఏమిటో అర్థంకాదు! ఇలా అన్నిపాత్రల చిత్రీకరణ అస్తవ్యస్తంగా, గందరగోళంగా వుంది. అనవసర పాత్రలు కూడా చిత్రంలో చోటుచేసుకున్నాయి.

రాజేంద్ర నిరుద్యోగులతో ఇంటర్వ్యూ జరపడం, పనికోసం వచ్చిన మరోవ్యక్తి చేత తనను పదేపదే పొగిడించుకోవడం, ఆవ్యక్తి హావభావ విన్యాసం, భూదేవి పవిత్రనాశాపాలు కడుపుబ్బ నవ్విస్తాయి.

నటన విషయానికొస్తే పద్మగా రాధిక తక్కువగా నటించింది. రాజేంద్రగా మోహన్‌బాబు, గిరిప్రసాద్‌గా గిరిబాబు, రూపగా రజని నటనల్లో ప్రత్యేకత లేదు. జె. వి. రాఘవులు సమకూర్చిన సంగీతం అంతంతమాత్రమే.

*

సినిమా

(9వ పేజీ తరువాయి)

గణపతి రావు. సంగీతం జె. వి. మహదేవ్. నిర్మాతలు జి. సత్యనారాయణ, సి హెచ్. పాపారావు. ప్రస్తుతం బరులో షూటింగ్ పూర్తవుతుంది.

గ్రామీణ ఇతివృత్తాంను తెరకెక్కించడంలో పి. చంద్రశేఖరరెడ్డి దిట్ట.

రాశి
సిమెంట్
అధిక శక్తి ఎక్కువ మన్నికకు
దేవాలయ ఏజెన్సీస్
పొగతోట, నెల్లూరు ఫోన్: 4343

వెంకటగిరి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 12/87

గొల్ల సుదర్శనమ్మ W/o. లేట్ పేరమానందం —పిటిషనరు

1) గొల్ల ఎస్. మూర్తి
2) గొల్ల భాస్కరరావు
3) ఎవ్వరికి సంబంధిస్తే వారికి
—రెస్పాండెంట్స్

ఆక్షేపణ నోటీసు

పై ఓ.పి. లో పిటిషనరు తనభర్త (లేట్) గొల్ల పేరమానందంకు రావలసియున్న డి. సి. ఆర్. జి. మొత్తము రు. 4200/-లు నిమిత్తం పై కోర్టులో సక్సెషన్ సర్టిఫికేటు కొరకు పై పిటిషన్ దాఖలు చేయబడియున్నది. యిందును గురించి ఎవ్వరికైనా ఎటువంటి ఆక్షేపణలు వున్నయెడల పై కోర్టులో తేది 5-5-87 వాయిదారోజున ఉదయం 10½ గంటలకు హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనియెడల సదరు విషయమును పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలకముగా యావన్మందికి తెలియజేయడమైనది.

—కె మదనమోహన
—ఎస్. సుబ్రహ్మణ్యం ఆచారి
పిటిషనర్ అడ్వొకేట్స్

నెల్లూరు ప్రి॥సి॥ము॥ కోర్టులో

O. P. No. 48/87

1. T. Mallikarjuna Rao
2. T. Venkatasesnamma
3. T Prasad
4. T. Subrahmanyam

(2 3 and 4 are minors by guardian T. Mallikarjuna Rao (Ist petitioner)

ప్రకటన

టి నర్సయ్య Reller operater R & B గారు 6-1-1980న యున్నా అతని భార్య టి. పద్మావతమ్మ గారు తేది 28-7-1981 న చనిపోయినారు. పై నంబరున 1 నుండి 4 పిటిషనర్లు సదరు నర్సయ్యగారి యొక్క కుమారులు. వారసులై యున్నారు. సదరు 1వ పిటిషనరు మేజరున్నూ 2 3 4 పిటిషనర్లు మైనర్లును ఆయున్నారు. వారికి గార్డియన్ 1వ పిటిషనరు టి మల్లికార్జునరావు అయియున్నారు. పై పిటిషనర్లను వారసులుగా గుర్తించుటకునూ సక్సెషన్ సర్టిఫికేటుకొరకు ఈ పిటిషను పై కోర్టులో దాఖలు చేసినందున ఆక్షేపణ ఎవరైనవున్న యెడల తెలుపుకొనుటకుగాను 5-5-87 తేదికి వాయిదా వేసియున్నారు. ఎవరికైన ఆక్షేపణ వున్న యెడల వాయిదాన ఉదయం 10-30 గంటలకు స్వయముగాగాని వకీలు ద్వారాగాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని తెల్పడమైనది.

—కె. శేఖర్
పిటిషనరు తరపు అడ్వొకేటు

జాతకములు-
ముహూర్తములు

జాతకములు వ్రాయుట చెప్పుట. వివాహ ముహూర్తములు, శంకుస్థాపన గృహప్రవేశము ముహూర్తములు పెట్టబడును

మత్స్య యంత్రములు

వాస్తు సరిలేనిఇండ్లకు వాస్తుదోషం గలఇండ్లకు, కట్టి 30 సంవత్సరాలైన ఇండ్లకు మత్స్య యంత్రములు వేయించుకొనిన దోష నివృత్తి అగును. వివరములకు:

స్థపతి (శిల్పి-సిద్ధాంతి)
శ్రీ భవాని I.T.I. కాంపౌండులో
రంగనాయకులపేట-నెల్లూరు.

కనపడుట లేదు

అబ్బయ్య ప్రభాకరా!

నీవు నన్ను వదలివెళ్ళినప్పటి నుంచి నేను చాలా దిగులుపడి వున్నాను. నీవు లేకుండా నేను బ్రతుకలేను. ఈ దశలో అయినా వచ్చి నాకుసంతోషం కలుగచేయి, నేనింకెంతో కాలం బ్రతుకను. నీ వెంటనుండేది తోసిపేసి డబ్బుకంపు తాను. వెంటనే పూనేకి వచ్చేసెయ్.

మా అబ్బాయికి డ్రైవింగ్‌తెలుసు డ్రైవర్‌గాకూడా పనిచేస్తూ వుండి వచ్చు సికింద్రాబాద్ స్టేషన్ ప్రాంతంలోవున్నట్టుపోలికి తెలుస్తున్నది దయచేసి ఎవరికైనా కనబడితే నాకు తెలిపిన తగిన బహుమతి ఇవ్వగలను.

-బెల్లంకొండ వెంకటేశ్వర్లు
విడవలూరు 524 318
నెల్లూరు జిల్లా

ఆత్మకూరు డి. ము. కోర్టులో

E P No. 1 of 1984

O. S. 185 of 1973

సిండికేటు బ్యాంకు -డి. హో.

1. సూరపనేని రంగారావు వగైరాలు
జె. డి. లు

To.

1. సూరపనేని రంగారావు
S/o. ...
మాచవరం (యా) పిడుగురాళ్ళ
గురిజాలం తా. గుంటూరు జిల్లా

పై నంబరున డి హో నీపై మలు దావా పెట్టియున్నందున నీ సి.పి.సి. ఆర్డరు 21 రూలు 66 నోటీసు నిమిత్తం 22-4 87 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక నీవు పై వాయిదారోజున 10-30 గం కు పై కోర్టులో హాజరయి నీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల నీపరోక్షమందు తీర్మానించబడును.

-యస్. మహాదేవరెడ్డి
అడ్వకేటు.

ప్రియా
సిమెంట్
స్వదేశంలో విదేశీస్థాయి సిమెంట్
దేవాలయ ఏజెన్సీస్
పొగతోట, నెల్లూరు ఫోన్: 1313

శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానము
పెంచలకోన, రాపూరు మండలము-నెల్లూరుజిల్లా

వేలం ప్రకటన

పై దేవస్థానములో తేది 10-5-87 నుండి 14-5-87 వరకు బ్రహ్మోత్సవములు జరుగును. సదరు బ్రహ్మోత్సవము సందర్భములో 7-5-87 నుండి 20-5-87 తేది వరకు దేవాలయంవద్ద తాత్కాలిక అంగళ్ళు, హోటళ్ళు పెట్టుకొనుటకు ఖాళీస్థలములను తేది 25-4-87 ఉదయం 11 గం॥ నుండి పెంచలకోనలో దేవస్థానము కార్యాలయమువద్ద బహిరంగ వేలము పాటలలో కౌలుకు యివ్వబడును. ప్రతిపాటకు పెద్ద హోటళ్ళకు రు. 100/- మిగత అంగళ్ళకు హోటళ్ళకు రు. 30/- డిపాజిట్టు చెల్లించి పాటలలో పాల్గొనవలయును. పాట పూర్తి అయిన వెంటనే పాట మొత్తము సొమ్మును చెల్లించి రశీదు పొందవలయును మిగతా పాట కండిషన్లను పాట సమయమునందు గాని, దేవస్థాన కార్యాలయమునందు గాని తెలుసుకొనవచ్చును

పెంచలకోన 7-4-87

ఎస్. రాజరత్నం మొదలియార్
కార్యనిర్వహణాధికారి

కొత్తగా ఏర్పడిన సొసైటీలివీ

మొదటి బ్రాకెట్లో ఏర్పడిన సొసైటీ, దాని పరిధిలోకివచ్చే గ్రామాల వివరాలు రెండవ బ్రాకెట్లో ఏ తేదీలో ఏ సొసైటీలు రిజిస్టర్ అయ్యాయో ఆ తేదీలు ఇవ్వబడినవి.

శ్రీరంగాపురం (1-1) మారంరెడ్డి పల్లి

పెద్దకొండు (4-2). చిరకంటి పాలెం (కూర్చోబెట్టుకుంటి, గువ్వడి) 2 కమ్మరెడ్డిపల్లి

చుక్కలూరు (6-3) పద్మనాభ (తెట్టు పాలు)2 కొమ్మరిపాలెం, (ఏరుకొల్లు) 3 పోతుశేఖర (వందిపాలు)

మర్రిపాలు (6-3) 1 తిమ్మవరం (పసుపులాయమకుంట్లపల్లి) 2 బూదవాడ (విసి-గుంట) 3 పొంగూరు (కంద్రిగ వెంకటేశ్వర పురం)

వింజమూరు (6-2) 1 వింజమూరు (గుండెకుకల) 2. లాకంకొండ(కుమెద పాలు, రావిపాలు)

కలిగిరి (6-4) 1. తెల్లపాలు, 2. పసుపులంకపాలెం, 3. పాపవాపురం (సిద్ధవరంకొండు, గుడ్లదొన) 4. కలిగిరి.

కొండాపురం (6-3) 1. కాకుమాను పురం 2. భీమవరప్పాడు 3. గుడవల్లూరు (గరిమెళపెంట, తూర్పుబంగారుపల్లి)

కావలి (12-2) 1. కావలి (అన్న గారిపాలెం, గంధర్వ, తాళ్ళపాలెం, సౌరవరం, బుచ్చిగుంట, అర్. వి. పాలెం మునుమారు, 2. అన్నవరం ((దాన్మాండ్రాక కొత్తపాలెం, వివ్రకాశ)

3 జలదంకి (అల్లూరపాలెం)

బోగోలు (6-2) 1 పవ్వలదిన్నె (మంగమూరు) 2 చాగుంటపాలెం (ఇన్నిగిరిగూడూరు, తాళ్ళూరు)

కోవూరు (6-2) 1. ఇనమడుగు (వేగూరు మొదేగుంట) 2 కమ్మపాలెం (గంగవరం)

కొడవలూరు (9-4) పెమ్మాలెట్టి పాలెం (గుంగవరం యల్లాయపాలెం. దార్లగుంటపాలెం) 2. గుండాలమ్మ పాలెం (కాకేగుంటపాలు రామమ్మ పాలెం) 3. తలమంచి 4 కమ్మపాలెం

విరపల్లూరు (6-3) 1 ముదివర్తి (ఊటుకూరు, దావిళ్ళ) 2 విరపల్లూరు (పార్లపల్లి) 3 కొండ్రిదండి గుంట (నాయుకిర్లం)

తడగర్తి (3-2) దగర్తి (బోడిగుడి పాలు) 2. పెరుమాళ్లపాడు.

ఉల్లూరు (7-2) 1. ఉల్లూరు (ఉల్లూరు వ్యవసాయ, ఇస్కపల్లి, ఉల్లూరు పశుపోషక సిగపేట) 2. పుంజి (అందు పూరు)

ఇందిరెడ్డిపాలెం (3-3) 1. దామరమడుగు, 2. ఇందిరెడ్డి పాలెం, 3. వవ్వేరు.

నంగం (6-3) 1. పంగం (సిద్ధి పురం. దవ్వూరు) 2. బంగాల ఖండ్రిగ (తరుదువాయి) 3. బంగాలదొర్వు

ఆత్మకూరు (4-4) 1. దోయఁచెరువు వెళ్ళ, 2 బక్తపాళ, 3. ఎన్నవారి, 4 ఆత్మకూరు.

అనుమసముద్రంపేట (6-3) 1. శ్రీకొండ, 2 దివసపు (బొమ్మవరం, పెదపట్టపుపురం) 3 చాకలేరు.

ఎగువకపాగరం (4-2) 1 ఎగువక పురం (రామ ఉప్పలపాడు శ్రీరామ నెల్లూరం 2 వెలగపట్ల

అందుకూరుపేట (4-2) 1 దిగి మంచి (రేణు) 2 బుచ్చిరెడ్డిపాళెం

బోగోలు గూడూరు (4-2) 1. పేరూరు, 2 తూరుపు (మంగళగిరిదిబ్బ బోగోలుగూడూరు)

వెంకటాచలం (11-4) 1. పెద్దవెరు పూరు (రోహుపాడు) 2. చింతారెడ్డి పాలెం, 3. పాత మోపూరు (వరసింహ పురం) 4 గుండ్లపాలెం (ఆమంచర్ల, కలివిపాలెం, ఆలిపుగం, మూరదాన గూడూరు, కసుపర్తిపాడు)

వెంకటగిరి (8-3) 1. చిగుంటపాలెం (వర్వేపల్లి) 2 ఇడిమేపల్లి (ఇన్నపాలెం) 3 కసుమూరు (రవట పాలెం, కాకటూరు)

ముత్తుకూరు (8-3) 1. ముసమారు వారి పాలెం (ఉమ్మరమిట్ట) 2 మామిడి పూడి (కృష్ణాపట్నం, తాళ్ళపూడి, దువ్వూరువారి పాలెం) 3. ఈపూరు (వంటపాలెం)

పాదలకూరు (13-4) 1 పాదలకూరు (ముదిగోడు, దాటగొట్ల) 2. నాయుడుపేట (నిడుపూరు, వాటివర్తి) 3. పులికొల్లు 4. మొగళ్ళూరు (ఆర్. వై. పాలెం, మనుబోలు, మర్రివళ్లె, వెల్లో వళ్లె, మాల్యాలపల్లి)

దేవర్ (6-3) 1. చిత్తలూరు (గాలి పాలెం) 2 దేవర్ (శ్రీరామందారిపల్లి) 3. మాదనూరు (గొల్లపల్లి).

కలువాయి (6-3) 1 గుండూరు (వింతకుపాలెం) 2 కలువాయి 3. కుల్లంచి (దాదూరు, దుగ్గూరు).

రాపూరు (6-4) 1 ఆదూరుపల్లి, 2 విసిగుపు, 3. రాపూరు (పెమలపల్లి, గుంటపాళ) 4. సిద్ధవరం.

పైడుపురం (10-5) 1 ముత్తుకూరు, 2 పైడుపురం (గ్రద్దలూరు) 3 లింగసముద్రం (వేమురెడ్డి) 4. దాగణం రాజుపాలెం (పలింగెర్ల, కొమ్మపాడు 5 లింగసపాలెం (పోతేగుంట).

గూడూరు (8-4) 1. గూడూరు పశుపతి, చెన్నూరు) 2 బొంగుంట (వెదిరర్ల) 3. వెంకటేపు, 4 చెన్నూరు (వింధూరు)

మనుబోలు (9-4) 1. బద్దెవోలు (కట్టుబడల్లి, వెంకన్నపాలెం, 2. మనుబోలు 3. మకమమారు (వడ్డిపూడి, కొండపాలెం, వీరంకల్లి) 4 గురువింద పూడి.

చిల్లకూరు (5-5) 1 వింతవరం, 2. కడివేడు, 3. బూదనం. 4 చిల్లకూరు, 5 తిక్కవగుంటపాలెం

వాకాడు (3-2) 1. వాకాడు, 2. దుగరాజపట్నం (గొల్లపాలెం)

కోట (8-5) 1. ముద్దూరు, 2. చిట్టమూరు, 3 తుమ్మరవాక (గునుపూడు) 4. దుబ్బసిరి, 5. మొలకలపూడి

నాయుడుపేట (9-5) 1 కండ్రిగ, 2 అన్నమేడు (కన్నమాల) 3 పెన్నల పాలెం, 4. నాయుడుపేట (గుమ్మాళ్ళ) 5. వాకిచర్లఅంబాగ (దిమవరం, కోవేటి రాజపాలెం)

పెళ్ళకూరు (8-3) 1. చిల్లకూరు పాల్యూరు, అగ్రంపేట) 2. వెంకేరు పాలెం) 3 కోవూరు రాజపాలెం)

ఓజిలి (9-5) 1. ఓజిలి కొండ 2. పెదపట్టపు 3 అనికేపాలు (మొండి కట్టలాపాలెం) 4 పడుగుపాడు, 5. ఇందాం (మిమ్మాయిపాలెం)6 వెలుగోళ్ళ పూడి (కరుబ్బదోట)

దొరవారిసత్రం (4-3) 1 ఆవె పూడి, 2. పాలెంరెడ్డిపాలెం (బారూరు) 3 వెంబలి.

మాంబూరుపేట (2-2) 1 దామవెల్లాము, 2 మాంబూరుపేట.

తడ (4-3) 1 వెంకటేపు, 2 కడలూరు 3 గ్రద్దగుంట (గూడూరు)

వెంకటగిరి (8-4) 1. గుండాల సముద్రం (కలపాకు) 2. ఛాలపేట 3. యాతలూరు 4. బంగారుశెట్టి (బొప్పాపురం)

బాలాయపల్లి (5-5) 1. ఉయ్యండ, 2. బాలాయపల్లి 3 యాతవరం, 4. నిడిగల్లు, 5. వైకవరం

ధర్మాలి (9-4) 1. మోపూరు, (రంగవోలు, దగ్గవోలు, గొల్లకల్లి)2 లింగసముద్రం 3 ఆల్తూరుపేట (వెన్న సముద్రం) 4, ధర్మాలి (మర్రపాలెం).

జమీందారైతు
టెలిఫోన్
నంబరు మారింది
కొత్త నంబరు
7354

అరుణయట
సువాసనలు వెదజల్లే
పూలమొక్కలనడుమ
హాయినిగొలిపే
చల్లని వెన్నెల వెలుగులో
వీనుల విందుగొలిపే
లైట్ మ్యూజిక్ వింటూ
హితులు, సన్నిహితుల
సరసన
కబుర్లు చెప్పుకుంటూ.
ఘుమఘుమలాడే వేడివేడి
రుచికర మాంసాహారాలు
తింటూ
హాయి .సంతృప్తిని
పొందండి!
మా 'రూఫ్ గార్డెన్'
సూటుపడు-మన్యాదకు
రుచికి శుచికి
హాయికి -సంతృప్తికి
నిలయం

HOTEL BASOTA

25 సంవత్సరాలుగా
మాంసాహార వంటకాల రుచిలో-శుచిలో మీ ఆదరాభిమానాలు
చూరగొన్న హోటల్ బసోట వారి మరోకానుక
"బసోట రూఫ్‌గార్డెన్"
(హోటల్ బసోట మేడమీద)
ప్రారంభం 22-4-87 బుధవారం సా॥ 6 గం.కు
మా ఖాతాదారులు, శ్రేయోభిలాషులు, అభిమానులు
యధావిధిగా ప్రోత్సహించ ప్రార్థిస్తున్నాము.
చపాతి, పరోట, దోశ-పాయ
మరియు స్పెషల్ ఐటమ్స్ మా ప్రత్యేకత
సర్వీస్ వేళలు :
ఉదయం 7 నుండి 11 గం. వరకు
సాయంత్రం 6 నుండి 11 గం. వరకు
హోటల్ బసోట వి. సి.
కమ్మని మాంసాహార నిలయం
సుబేదారుపేట-వెల్లూరు ఫోన్ : 3629

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A.P.)